ANDHRA JYOTI, VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★

Telephone 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.
ఒక మాసానికి	4-62	5-34
మూడు మాసాలకు	13-86	16-02
ఆరు మాసాలకు	27-72	32-04
సంవత్సరానికి	55-44	64-08

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122517

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
★
వెల : 40 పైసలు

సంపుటి 12 :: సంచిక 118 | విజయవాడ, అక్టోబరు 30, 1971 శనివారం | 6 పేజీలు : 15 పైసలు

బంగ్లాదేశ్ కాందిశీకులవల్ల ఇండియా భద్రతకు ప్రమాదం

భారతదేశం సుస్థిరత కాపాడుకొనలేకపోతే ప్రపంచ శాంతికే ముప్పు అని ప్రధాని హెచ్చరిక

ఆస్ట్రియా నాయకులతో చర్చలపట్ల శ్రీమతి ఇందిరా గాంధి సంతృప్తి

వియన్నా, అక్టోబర్ 29—

ఇండియా సుస్థిరతను కాపాడుకొనలేకపోతే ఆసియాకు మాత్రమేగాక ప్రపంచ శాంతికే ప్రమాదం వాటిల్లగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి స్పష్టంచేశారు.

అమె గత రాత్రి విదేశాంగ విధానానికి సంబంధించిన ఆస్ట్రియన్ సొసైటి సమావేశంలో ప్రసంగిస్తూ, బంగ్లాదేశ్ సంక్షోభం వల్ల ఇండియా ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఆస్ట్రియా ప్రభుత్వం, ప్రజలు సానుభూతి ప్రదర్శిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

తూర్పు బెంగాల్ నుంచి లక్షలాది మంది కాందిశీకులు వచ్చిన పరిణామం దేశ భద్రతకు, సుస్థిరతకు ముప్పు వాటిల్లినదని శ్రీమతి గాంధి చెప్పారు.

బంగ్లాదేశ్ సంక్షోభాన్ని గురించి, ఇందియాలో పరిణామాలను గురించి అమె వివరించారు.

బంగా బంధు షేక్ ముజిబుర్ రహమాన్ పెద్ద మెజారిటితో నాయకునిగా ఎన్నికైనారని, పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం ఎన్నికల తరువాత వునరాలోచనలో పడినదని ప్రధాని చెప్పారు.

ముజిబుర్ రహమాన్‌ను ప్రధానిగా అంగీకరించి ప్రజాస్వామ్యాన్ని వునఃప్రతిష్ఠ రింపడానికి బదులు, ఆయనతో దీర్ఘకాల సంప్రతింపులు జరిపి, తూర్పు బెంగాలుకు పెద్ద సంఖ్యలో సైన్యాన్ని దింపారని, ప్రపంచంలో కనివిని ఎరుగని భీకరవాతావరణాన్ని సృష్టించారని ప్రధాని చెప్పారు.

అంతకుముందు అమె పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ దైవాపాక్షిక సమస్యలను పరిష్కరించడానికి ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ తో పంచా-బాలకు తాను సంతోషంగా అంగీకరించగలనని వునరుద్ఘాటించారు. అయితే బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సమస్యకాదని అమె చెప్పారు.

అది తూర్పుబెంగాల్ ప్రజలకు, సైనిక ప్రభుత్వానికి సంబంధించిన సమస్య అని అమె చెప్పారు.

రోజు వేలాదిమంది కాందిశీకులు బంగ్లాదేశ్ నుంచి వస్తూ, అక్కడి సైనిక దురంతాలను గురించి చెబుతుండగా కాందిశీకులు ఇండియా నుంచి స్వదేశం తరలివెళ్ళడం అసాధ్యమని శ్రీమతి గాంధి చెప్పారు.

యుద్ధాన్ని నివారించడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నదని, అదే సమయంలో కాందిశీకులకు స్వదేశం పంపాలని కృతనిశ్చయంతో వున్నదని భారత ప్రధాని చెప్పారు.

రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న శ్రీయుతులు పి. బసిరెడ్డి, ఏ మదనమోహన్, చల్లా సుబ్బారాయుడు, శ్రీమతి పద్మాభాస్కరరెడ్డి

లోకం తీరు

"చికాకు పడకండి ఇంకొక జీవితా లేదని ప్రకటించలేదుగా?"

"ప్రభుత్వ పరిశీలనలో భూమిశిస్తు రద్దు సమస్య"

హైదరాబాద్ సభలో ముఖ్యమంత్రి వెల్లడి

నగరం శివార్లలో రసాయనాల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 29—

భూమి శిస్తును రద్దుచేయడానికి గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి వి. నరసింహారావు నేడిక్కడ చెప్పారు.

నగర శివార్లలో నాచారం పారిశ్రామిక వాడవద్ద రసాయనాల ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం సభకు అధ్యక్షత వహిస్తూ ముఖ్యమంత్రి పై విషయం చెప్పారు. పన్ను చెల్లించగల శక్తిలో నిమిత్తంలేకుండా భూమి శిస్తు విధించడం 'దుర్మార్గమని' ఏదో ఒక రోజున దాని స్థానంలో హేతుబద్ధమైన కాత్రీయ పద్ధతిని ప్రవేశపెట్టవలసివుందని ఆయన అన్నారు.

మొత్తం శిస్తు రద్దుచేయకపోయినప్పటికి సాంఘిక న్యాయం దృష్ట్యా సన్నకారు రైతులపై శిస్తును రద్దుచేయాలని ఇంతకుముందు నుంచే కోరుతున్నారని ఆయన చెప్పారు. అందువల్ల భూమిమీదగాక, ఉత్పత్తిపై పన్ను విధించే విషయం ఆలోచించవలసిన సమయం వచ్చిందన్నారు.

మద్రాసు, బొంబాయి, కలకత్తాకు చెందిన పలువురు ధనికులు సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఫార్మాలిన్ అండ్ ఫైన్ కెమికల్స్ సంస్థను కేంద్ర పెట్రోలియమ్ రసాయనాల శాఖ మంత్రి శ్రీ పి. సి. సేథీ ప్రారంభోత్సవం చేశారు.

కొత్త సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. ఆనందం అంతకుముందు మాట్లాడుతూ, ముఖ్యమంత్రితో సంప్రతించాలనుకుంటున్నానని శ్రీ నరసింహారావు చెప్పారు.

శ్రీ సేథీ ప్రసంగం

కేంద్ర మంత్రి శ్రీ సేథీ మాట్లాడుతూ, ప్రపంచంలో రసాయనిక పరిశ్రమ ఎంతో అభివృద్ధి చెందినది. దాని ఫలితంగా ప్రజల అవసరాలలో ఎక్కువ భాగం తీరుతున్నాయని చెప్పారు.

భారతదేశంలో రసాయనిక పరిశ్రమ అభివృద్ధి చెందిన ఫలితంగా, ఎరువుల ఉత్పత్తి త్వరితగతిని అభివృద్ధి చెందినది శ్రీ సేథీ చెప్పారు. 1975 - 76 నాటికి నత్రజని, పాస్ఫేట్సు ఎరువుల ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధి సాధిస్తుందని ఆయన అన్నారు.

మందుల పరిశ్రమలో ఎంతో అభివృద్ధి సాధించామని, పది సంవత్సరాలలో ఉత్పత్తి పది కోట్ల నుంచి 250 కోట్ల రూపాయలకు పెరిగిందని ఆయన వెల్లడించారు. అయినప్పటికి సంపన్న దేశాలలో ఎక్కువ వాటి స్థాయికి ఇంకా చేరుకోవలసి వుందన్నారు.

రసాయనిక పరిశ్రమల విషయంలో ఇంకా ఎంతో అభివృద్ధి చెందవలసి వుందని, పెట్రో-కెమికల్ పరిశ్రమ అభివృద్ధికి ఇంకా ఎంతో అవకాశం వుందని ఆయన చెప్పారు. ఫార్మల్ డిహైడ్‌లో భాగమైన హెక్సామైన్

(మిగతా 2 వ పేజీలో)

సోవియెట్ వైమానిక దళాధికారి ఇండియా పర్యటన

ముందుగా నిర్ణయించలేదని అభిజ్ఞ వర్గాల వెల్లడి

మాస్కో, అక్టోబర్ 29 — సోవియెట్ వైమానికదళం ప్రధానాధికారి మార్షల్ పి ఎస్ కుటకోవ్ ఇండియా పర్యటన రెండు దేశాల రక్షణ దళాధినేతలు పరస్పరం అడుపుకొనే ఎర్యాఉపలను పోలినదని ఇక్కడ అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు.

అయితే ప్రస్తుత పరిస్థితులలో మార్షల్ కుటకోవ్ ఇండియా సందర్శించడం, ఇండియాపై దాడిచేయాలని పంకల్పించినవారిని విరోధించడానికి తోడ్పడగలదని అనుకుంటున్నారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తత పెరిగిన తరుణంలో ఈ పర్యటన జరుగుతున్నది.

సమితికి సహాయంలో కోతకు అమెరికా సెనెట్ తిరస్కృతి

వాషింగ్టన్, అక్టోబర్ 29—

చైనాను సమితిలో చేర్చుకోవాలని, తైవాన్‌ను బహిష్కరించాలని నిర్ణయం గైకొన్న దృష్ట్యా సమితి కార్యక్రమాలకు అమెరికా సహాయంలో కోత విధించాలన్న ప్రతిపాదనను అమెరికా సెనెట్ గత రాత్రి త్రోసివుచ్చింది.

విదేశీ సహాయం బిల్లులో సమితి కార్యక్రమాలకు కేటాయించిన 139 కోట్ల డాలర్లలో కోత విధించాలని సెనెటర్ జేమ్స్ బక్లీ ప్రతిపాదించిన సవరణను సెనెట్ 55—28 ఓట్లతో ఓడించింది.

ప్రధాని ఇందిరా గాంధీ లండన్ పయనం

ఆస్ట్రియా పర్యటన ముగింపు

వియన్నా, అక్టోబరు 29— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆస్ట్రియా పర్యటన ముగించుకొని నేడు లండన్ వెళ్ళారు.

అమె వియన్నా విమానాశ్రయం నుంచి భారత కాలమానంప్రకారం నేటిమధ్యాహ్నం 1.15 గంటలకు బయలుదేరారు. ప్రధాని శ్రీమతి గాంధి ప్రస్తుతం పర్యటిస్తున్న దేశాలలో బ్రిటన్ మూడవది.

నేతాజీ అదృశ్యంపై దర్యాప్తు

హాంకాంగ్, అక్టోబరు 29— నేతాజీ సుభాస్ చంద్రబోస్ అదృశ్యంపై దర్యాప్తు జరపవలసిన భారత ప్రభుత్వం నియమించిన ఏకసభ్య సంఘం హాంకాంగ్‌లో నవంబరు 12 నుంచి 18వ తేదీవరకు దర్యాప్తు జరుపుతుంది. ఈ సంఘాన్ని జస్టిస్ శ్రీ జి. డి. ఖోస్లా అధ్యక్షతన నియమించారు.

రాయలసీమ అభివృద్ధికి 1123 కోట్లతో బృహత్ పథకం

వచ్చే 15 సంవత్సరాలలో అమలు జరపాలని పాంతీయమండలి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 29—

రాయలసీమ అభివృద్ధికి వచ్చే 15 సంవత్సరాలకు రు. 1123 కోట్లతో ఒక ప్రాంతీయ ప్రణాళికను అభివృద్ధిబోర్డు నిర్ణయించింది.

ఈ ప్రణాళికను నిర్ణయించడంతో అభివృద్ధి బోర్డు నిర్వహించవలసిన ప్రాథమిక కార్యక్రమం పూర్తి అయినట్లవుతుంది.

ఈ విషయాన్ని బోర్డు అధ్యక్షుడు శ్రీ కె. వి. చేమారెడ్డి పత్రికా ప్రతినిధులకు తెలియచేస్తూ, దానిని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించవలసి వున్నదని అన్నారు.

1983-84 సంవత్సరంలో అంతమయ్యే ఈ ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం 514 కోట్లు, కేంద్ర ప్రభుత్వం 142.5 కోట్లు ఇవ్వవలసి వుంటుంది. సంస్థాపరమైన పెట్టుబడులు (ఇన్వెస్ట్‌మెంట్ ఫైనాన్సెస్) 237.5 కోట్లు ప్రయివేటు పెట్టుబడులు 227.2 కోట్లు వుంటాయి.

శ్రీ చేమారెడ్డి ఈ అంశాలు పత్రికా ప్రతినిధులకు తెలియచేస్తూ, అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతాలను ప్రణాళికమొత్తంలో 10 శాతం కేటాయింపులను 25 శాతం పెంచవలసిందిగా కేంద్రాన్ని కోరడం జరుగుతున్నదని అన్నారు.

ఈ మొత్తం ప్రణాళికను అమలుజరుపుటకు గాను ప్రణాళికలో 250 కోట్లు, అయిదవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి వున్నది.

ఈ పథకంలో పాలించవలసిన ముఖ్యాంశాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

1978-79 సంవత్సరంతో అంతమయ్యే అయిదవ ప్రణాళికలో నేటి వనరులను పూర్తిగా వినియోగించుకోవాలి. రాయలసీమలోని అన్ని గ్రామాలకు 1976 వరకు విద్యుదీకరణ జరగాలి.

అయిదవ ప్రణాళికాంతంలో అన్ని గ్రామాలను కలుపుతూ రోడ్ల నిర్మాణం పూర్తిచేయాలి.

నాలుగవ ప్రణాళికాంతం (1973-74) లో సంచితీటి అవసరాలను, అన్ని మునిసిపాలిటీలలో రక్షితనీటి పథకాలను పెట్టుబడులు అలాగవారికి, తెలుగువారికి గృహవసతి కల్పించాలి.

అయిదవ ప్రణాళికాంతానికి నీటి పారుదలకు 140 కోట్లు, విద్యుదుత్పత్తికి 53 కోట్లు పెట్టుబడులు అవసరం.

అనవ ప్రణాళికాంతం వరకు పరిశ్ర

(మిగతా 3 వ పేజీలో)



40,00,00,000
నలభై కోట్ల పనామా సిగరెట్లు రష్యాకు
ఎగుమతి అయినాయి

ఒకే బ్రాండ్ కోసం ఇంతవరకూ లభించిన ఒకే పెద్ద ఎగుమతి ఆర్డరు, ప్రమాణం మరియు విలువ.రెండింటిలో ఇంతవరకూ పెద్దది! సోవియట్ రష్యాకు ఇంత బ్రహ్మాండమైన ఎగుమతి గోల్డెన్ టొబాకో కంపెనీ ఏడు నెలల కాస్త సమయంలోనే పూర్తి చేసింది; ఇది భారతదేశపు సిగరెట్లు పరిశ్రమ చరిత్రలో నిజంగా సువర్ణ ఘట్టం. దాని తరగతిలో మొదటి కాలంగా భారతదేశంలో సర్వాధిక విక్రయంగల బ్రాండ్ అయిన పనామా ఇప్పుడు దేశానికి విఖ్యాతి మరియు విదేశీ ద్రవ్యం గడించేందుకు బయలు దేరింది.

ఈ ఎగుమతి సాధనను గూర్చి సబబుగా గర్వపడుతోంది. గోల్డెన్ టొబాకో కంపెనీ—యాజమాన్యంలో, కంట్రోలులో, మానేజిమెంటు మరియు సాంకేతిక విజ్ఞానంలో పూర్తిగా భారతీయమైనది.

GTC GOLDEN
గోల్డెన్ టొబాకో కం. లిమిటెడ్, బొంబాయి-3
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

1971 అక్టోబర్ 30 శనివారం
శ్రీ విరోదికృతునామ సంవత్సర కార్తీక శుద్ధ ఏకాదశి
ఏకాదశి: నా॥ 5-07 శతభిషం: ఉ॥ 8-01
వర్జ్యం: సా॥ 2-50 నుంచి 4-17 వరకు

1971 అక్టోబర్ 31 ఆదివారం
శ్రీ విరోదికృతునామ సంవత్సర కార్తీక శుద్ధ ద్వాదశి
ద్వాదశి: సా॥ 1-57 పూర్వాభాద్ర: ఉ॥ 6-47
ఉత్తరాభాద్ర: తె॥ 4-06
వర్జ్యం: సా॥ 3-19 నుంచి 4-44 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ముంపు నివారణ పథకాలు

ప్రాజెక్టులు నిర్మించి వ్యవసాయ భూములకు జలాధారం కల్పించడం ఎంత అవసరమో, వరదనీరు, మురుగునీరు పారడానికి సౌకర్యాలను కల్పించడం కూడా అంతే అవసరం ఒక సౌకర్యాన్ని కల్పించి రెండవదాన్ని అలక్ష్యం చేయడంవల్ల ప్రయోజనం వుండకపోగా తీరని నష్టం సంభవిస్తుంది.

ఈ సంవత్సరం మొత్తం రాష్ట్రంలో అదనులో వర్షాలు పడకపోవడం వల్ల తీవ్రమైన దుర్భిక్షం ఏర్పడింది రాష్ట్రానికి ఇది అత్యంత ప్రధానమైన తక్షణ సమస్యగా పరిణమించింది. అందువల్ల దానిపై రాష్ట్ర ప్రభుత్వం తన దృష్టిని కేంద్రీకరించడం సముచితమేగాని, అదే సమయంలో ఏటేటా తలెత్తించే ఇతర వ్యవసాయ సమస్యలను అలక్ష్యం చేయడం సమర్థనీయంకాదు.

రాయలసీమ జిల్లాలకు దాదాపుగా ప్రతి సంవత్సరం దుర్భిక్షం ఎంత తీవ్రమైన సమస్యగా వున్నదో, కోస్తా జిల్లాలలో, ముఖ్యంగా డెల్టా ప్రాంతాలలో, వరదల నివారణకు, మురుగునీటి పారుదలకు తగు సౌకర్యాలు లేకపోవడం అంత బాధాకరంగా వున్నది. ఉత్తర భారతదేశంలోవలె మనకు పెద్ద నదుల నుంచి వరదల భయం అంతగా లేదుగాని, ఈ ప్రాంతంలో చిన్న నదులు, ఏరులు, వాగులు ఎన్నో వుండడంవల్ల, భారీ వర్షాలు కురిసిన ప్రతి ఏడాది ఇవి పొంగడం, చుట్టుప్రక్కల పల్లెలకు, పట్టణాలకు, వ్యవసాయ భూములకు విపరీతమైన నష్టం కలగజేయడం జరుగుతున్నది

ఎప్పుడు అనావృష్టి సంభవిస్తుందో ముందుగా ఊహించలేనట్లే, ఎప్పుడు అతివృష్టి తటస్థిస్తుందో కూడా ముందుగా చెప్పలేము అందుచేత అనావృష్టికివలె అతివృష్టికి కూడా శాశ్వత ప్రాతిపదికపై ముందు జాగ్రత్త పడడం అవసరం.

డెల్టా జిల్లాలలో 1964 నాటి వరదలకు సంభవించిన నష్టాన్ని చూచిన తర్వాత కేంద్ర ప్రభుత్వం మిత్రా కమిటీని నియమించడం, ఆ కమిటీ కొన్ని ముఖ్యమైన సిఫారసులు చేయడం జరిగింది కాని ధనాభావాన్ని కారణంగా చూపి రాష్ట్ర ప్రభుత్వం ఆ సిఫారసుల అమలుకు ఏ మాత్రం తొందర చూపలేదు. ఆ తర్వాత ప్రజల ఒత్తిడివల్ల కొంత వేడిపుట్టి మొత్తంపై పనులు ప్రారంభించింది. ఇందుకోసం డ్రెయినేజ్ సెస్సును కూడా వసూలు చేస్తున్నది.

పాత మురుగు కాల్వల మరమ్మతులు, కొత్తవాటి త్రవ్వకం మొదలైన పనులు ఏ యే ప్రాంతాలలో ఏ యే దశలలో వున్నాయో తెలియదుగాని, మొత్తంపై అవి పూర్తికాలేదు. ఇంకా జరగవలసిన పని ఎంతో వున్నది.

అయినప్పుడు జరగవలసిన పనులను చురుకుగా జరిపించి త్వరలో పూర్తిచేయాలిగాని, అర్థంతరంగా వాటిని వదలివేయడంలో అర్థంలేదు డెల్టా జిల్లాలలో డ్రెయినేజ్ సౌకర్యాల కల్పనకు మూడు చోట్ల — చీరాల, విజయవాడ, ఏలూరులలో — డ్రెయినేజ్ పర్కిల్స్‌ను ఏర్పాటుచేశారు. వీటిలో ఒకదాన్ని పూర్తిచేసి మిగిలిన రెంటిని ఎత్తివేయడానికి ప్రభుత్వం నిర్ణయం చేసినట్లు తెలుస్తున్నది. ఇదే నిజమైతే ఆలోచన పడదగిన విషయమే

ఈ యేడాది పనులకు అయిదున్నర కోట్ల రూపాయలు అవసరమని, రైతులు సరాలంలో సెస్సు చెల్లిస్తేనే పనులు సాగించడం సాధ్యమని ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నదట సరసగా కొన్నేళ్ళుగా వరదలకో, దుర్భిక్షానికో లోనవుతున్న రైతులు డ్రెయినేజ్ సెస్సును సకాలంలో ఎంతవరకు చెల్లించగలరో అనుమానం. అందువల్ల దానికి, దీనికి ముడిపెటక ప్రభుత్వం తలపెట్టిన పనిని పూర్తిచేయాలి. డ్రెయినేజ్ పర్కిల్స్‌ను ఎత్తివేయడానికి నిర్ణయం జరిగినట్లయితే దాన్ని ఉపసంహరించి రైతుల భయాందోళనలను తొలగించాలి.

ఇండియా భద్రతకు ముప్పు కలిగితే తగు చర్యలు

ఆస్ట్రియా నాయకులకు ఇందిర స్పష్టీకరణ

వియన్నా, అక్టోబర్ 29—

పాకిస్తాన్‌వల్ల భారతదేశం భద్రతకు ముప్పువాటిల్లిన పక్షంలో ఇండియా తగు విధంగా వ్యవహరించవలసి వుంటుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి హెచ్చరించారు

ఆస్ట్రియా చాన్సలర్ డాక్టర్ బ్రూనో క్రీస్కీతో సంభాషణల సందర్భంగా ఇరువురు అమెరికా ఇండియా పరిస్థితి "తాలా పమవుల"గా వున్నదని అమె అన్నారు.

ఇండో-పాకిస్తాన్ పరిస్థితిపై అమె చాన్సలర్ డాక్టర్ క్రీస్కీకి ప్రెసిడెంట్ నిక్సన్ తోనూ వివరించారు.

"ఇండియాకు యుద్ధంతో నిశ్చయంలేదు, కాని, మా దేశ భద్రతకు, సుస్థిరతకు ముప్పు వాటిల్లిన పక్షంలో అందుకు తగిన విధంగా వ్యవహరించవలసి వుంటుంది" అని డాక్టర్ క్రీస్కీకి ప్రధాని స్పష్టంచేసినట్లు తెలుస్తున్నది

తూర్పు బెంగాల్ సమస్యను సక్రమంగా పరిష్కరించవలసిందిగా ప్రసంద దేశాలు పాకిస్తాన్‌ను ఒప్పించలేక పోయాయని ఆస్ట్రియా నాయకులతో శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు. అక్కడ సాయుధ సంఘర్షణ ప్రజ్వరిల్లిన పక్షంలో దానివల్ల ఉత్పన్నం కాగల చిక్కులు ఒక ఆసియా మాత్రమేగాక మొత్తం ప్రపంచం ఎదుర్కొనవలసి వుంటుందని ప్రధాని చెప్పారు.

రోజుకు 30 వేల మంది కాందిశీకులు ఇండియా వస్తున్నారని. తూర్పు బెంగాల్‌లో హింసాకాండను గురించి వారు చెబుతున్న విషయాలను వింటున్న కాందిశీకులు ఎన్నడు స్వదేశం తిరిగి వెళ్ళగలరని కూడా ప్రధాని హెచ్చరించారు.

ఆస్ట్రియా నాయకులతో చర్చలపట్ల భారత ప్రధాని సంతృప్తి

బంగ్లాదేశ్ పరిస్థితి, దాని వల్ల రాగల రాజకీయ పరిణామాలపై తాను చెప్పిన అంశాలను ఆస్ట్రియా నాయకులు అవగాహన చేసుకున్నారని, ఈ చర్చలవల్ల ప్రధాని సంతృప్తితో లండన్ వెడుతున్నారని పి. టి. ఐ. ప్రత్యేక విలేకరి శ్రీ సేతురామన్ వ్రాస్తున్నాడు.

యూరోపియన్ రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించిన డాక్టర్ బ్రూనో క్రీస్కీ బంగ్లాదేశ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్‌ను విడుదల చేయాలని, కాందిశీకులు స్వదేశం తిరిగి వెళ్ళడానికి తగు హామీనివ్వాలని కోరారు.

ఉపఖండంలో శాంతి భద్రతల పరిరక్షణకు రాజకీయ పరిష్కారం కనుగొనాలన్న ఇండియా అభిప్రాయంతో ఆస్ట్రియా, బెల్జియంలు అంగీకరించినవట.

బెల్జియమ్ ప్రధాని గాస్టన్ ఎగ్స్కెన్సవలె గాక ఆస్ట్రియా నాయకులు బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారం కనుగొనడంలో ఆ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని గట్టిగా కోరారు.

తూర్పు బెంగాల్‌లో ప్రజాస్వామ్య శక్తులను పాకిస్తాన్ సైనిక పాలకులు అణచివేయకూడదని కూడా ప్రధానితో చర్చలలో ఆస్ట్రియా నాయకులు స్వష్టంచేసినట్లు తెలుస్తున్నది.

అసంఖ్యాకంగా కాందిశీకులు రావడం వల్ల ఇండియా ఎదుర్కొంటున్న చిక్కులను తాము అర్థంచేసుకొన్నామని. ఇండియావల్ల తమకు పూర్తి సానుభూతి కలదని డాక్టర్ క్రీస్కీ గత రెండురోజులుగా ప్రధానితో జరిపిన చర్చలలో స్పష్టంచేశారు.

"ఎక్సయిజ్ సుంకం చిన్న వార్తా పత్రికలకు వర్తింప చేయరాదు"

రాష్ట్రపతికి ఉర్దూ పత్రికల సంపాదకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 29— వార్తా పత్రికలపై విధించబడిన ఎక్సైజ్ సుంకం చిన్న వార్తా పత్రికలను మినహాయించాలని అఖిల భారత ఉర్దూ చిన్న పత్రికల సంపాదకుల సంఘం నిన్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కోరింది.

ఆ సంఘం అధ్యక్షుడు రషీదీ కిద్వాయ్ రాష్ట్రపతికి ఒక లేఖ వ్రాస్తూ ఉర్దూ చిన్న పత్రికల అస్తిత్వం కూడా పెద్ద ఇబ్బందులను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. వాటి వరదలు పరిమితమైనవని, ఎక్కడనైనా చాలా తక్కువగా వస్తున్నాయని ఆయన చెప్పారు.

వార్తా పత్రికపై రెండు పైసలు ఎక్సయిజ్ సుంకం విధించడం తమకు పెద్ద భారమని అయన చెప్పారు. దానివల్ల ఉర్దూ చిన్న వార్తా పత్రికలు మనడం అనివార్యమని కూడా రాష్ట్రపతికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

పేగ్ ప్రాంతంగా రోయంబత్తూరు జిల్లా

మద్రాసు, అక్టోబరు 29— మొత్తం కోయంబత్తూరు జిల్లాను ప్లేగ్ వ్యాధి పీడిత ప్రాంతంగా కలెక్టర్ ఎకటించినట్లు నేడు ఇక్కడ ప్రభుత్వ ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం తెల్పుతున్నది.

నవంబరు 1వ తేదీన సెలవు దినం

డిప్యూటీ లేబర్ కమిషనర్ ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 29— నవంబరు ఒకటవ తేదీ సోమవారం సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించినట్లు డిప్యూటీ లేబర్ కమిషనర్ తెలియజేశారు.

అందువల్ల ఆ రోజున వేతనంతో సెలవు దినంగా పరిగణించాలని, అన్ని సంస్థలను మూసివేయాలని, లేకపోయినట్లయితే శిక్షకు పాత్రులౌదురని అయిన దుకాణాల యజమానులకు విజ్ఞప్తి చేశారు.

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఆందోళన

నవంబర్ 1 నుంచి 14 వరకు దేశవ్యాప్తంగా ప్రదర్శనలకు జనసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 29—

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నవంబర్ ఒకటి నుంచి 14 వ తేదీవరకు ఆందోళన జరపాలని అఖిల భారత జనసంఘం నిర్ణయించింది.

ప్రభుత్వం హ్రస్వదృష్టితో చేపన ఆర్థిక విధానం పరిణామం ఇటీవల నెలలో నిత్యజీవితావసర వస్తువుల ధరలు ఎలా పెరిగినది ప్రజలకు తెలియజేయడానికి ఈ ఆందోళన జరపనున్నట్లు జనసంఘ ప్రతినిధి చెప్పారు.

నవంబర్ ఒకటి నుంచి 14 వ తేదీవరకు కాలాకా, జిల్లా కేంద్రాలలో బహిరంగ సభలు, ప్రదర్శనలు జరపవలసిందిగా వివిధ రాష్ట్రాల శాఖలకు, కేంద్రపాలిత ప్రాంతాల శాఖలకు కేంద్ర నాయకత్వం ఆదేశాలు పంపింది.

కడచిన పార్లమెంట్ సమావేశం కొత్త పన్నులు విధించినప్పటి నుంచి ఇప్పటివరకు నిత్య జీవితావసర వస్తువుల ధరలు ఎలా పెరిగినదీ ప్రజలకు వివరించడానికి పార్టీ కార్యకర్తలు పోగళ్లు సేకరించారు.

"దారిద్ర్యం నిర్మూలనకు" కొత్త కాంగ్రెసు చేసిన దాగ్దానాలు "కేవలం నినాదాలు" మాత్రమేనని ప్రజలకు తెలియజేయడానికి ఈ ధరలకు సంబంధించిన సమాచారం సేకరించినట్లు పార్టీ ప్రతినిధి చెప్పారు.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం నవంబర్ ఎనిమిదవ తేదీన మహిళా ప్రదర్శన దినంగా పరిగణిస్తారు. ఆరోజున మహిళా కార్యకర్తలు, వారి సానుభూతిపరులు నిత్యజీవితావసర వస్తువుల ధరలు ఇండెక్సుముందు ఎలా వున్నది, ఇప్పుడు ఎంత పెరిగినదీ వివరించే అట్టలను చేబూని ప్రదర్శనలు జరుపుతారు.

ప్రతిచోటా కేంద్రంలోని అధికారులకు ప్రభుత్వ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా మెమొరాండాలు సమర్పిస్తారు.

మామూలుగా బాలల దినోత్సవంగా జరుపుకొనే నవంబర్ 14 వ తేదీన ధరలకు వ్యతిరేకంగా పిలలు ప్రదర్శనలు జరుపుతారు.

నవంబర్ 15 వ తేదీన డిల్లీలోను, రాష్ట్ర రాజధానులలోను పెద్దఎత్తున ప్రదర్శనలు జరపడంద్వారా ఈ ఆందోళన కార్యక్రమం ముగుస్తుంది.

అఖరిరోజు ప్రదర్శనలలో ప్లాటీనియర్ నాయకులు, కేంద్ర, రాష్ట్ర నాయకులు పాల్గొంటారు.

ఢిల్లీలో పాక్ హైకమిషన్ ఫైళ్ళ ధ్వంసం

బంగ్లా మిషన్ వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 29— పాకిస్తాన్ హైకమిషనలోని అన్ని రహస్య ఫైళ్ళను తగులపెడుతున్నట్లు ఇక్కడ బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయం వెల్లడించింది.

పాకిస్తాన్ హైకమిషన్ లో పనిచేస్తున్న వారలందరు తమకు ఇష్టమైనట్లు తమకు సమాచారం అందినట్లు ఈ కార్యాలయం తెలియజేసింది.

పాకిస్తాన్ "యుద్ధ గ్రంథంలో" చేసిన మార్పులను ప్రకారం ఫైళ్ళను దహనం చేస్తున్నట్లు బంగ్లా మిషన్ వర్గాలు పేర్కొన్నాయి.

హైకమిషన్‌నుంచి స్వల్ప వ్యవధిలో నిష్క్రమించిన పైఅధికారి చేసిన సమయంలో దాక్యుమెంట్లను ధ్వంసం చేయడం పరిపాటి అని దౌత్య పరిశీలకులు అన్నారు.

'పాక్ ప్రమాదం దృష్ట్యా అప్రమత్తతతో మెలగాలి'

కాశ్మీర్ ప్రజలకు గవర్నర్, ముఖ్యమంత్రి విజ్ఞప్తి

జమ్మూ, అక్టోబర్ 29— పాకిస్తాన్ ప్రమాదంనుంచి ప్రజలు మరింత అప్రమత్తతతో వుండాలని పరిపాలనాప్రాంతాలలో పర్యటించిన జమ్మూ-కాశ్మీర్ గవర్నర్ శ్రీ లగ్ మాన్ సహాయ్, ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్‌లు విజ్ఞప్తి చేశారు.

శ్రీసహాయ్ పూంచ్‌లో నిన్నటి ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రజలు ధైర్యస్థయిర్యాలు చెక్కుచెదరకపోవడం హర్షణీయమని, సైనికులకు వారు అన్నివిధాల తోడ్పడగలరని ఆశిస్తున్నామని అన్నారు.

1965 లో పాకిస్తాన్ దాడికి గురియైన పూంచ్ ప్రాంతంలో నిన్న బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ ప్రసంగించారు.

ఇండియా తన దేశంలోనే నిక్కు ఆయుధాలను తయారు చేసుకొని బలీయంగా వున్నదని, పాకిస్తాన్ ఇతరులపై ఆధారపడుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ సాదిక్‌తో పాటు ఆ ప్రాంతాలు పర్యటించిన పి. టి. ఐ. విలేకరి పరిహద్దుకు కొద్ది కిలోమీటర్ల దూరంలో వున్న పట్టణాలలో పరిస్థితి మామూలుగా వున్నట్లు తెలియజేస్తున్నాడు.

ప్రెసిడెంట్ నిక్సన్‌తో టిటో తొలిదఫా చర్చలు

బ్రెజెన్‌వ్, ఇందిరా గాంధి, యాహ్యాఖాన్‌లతో సంభాషణలపైతనఅభిప్రాయాలువివరించారట

వాషింగ్టన్, అక్టోబరు 29—

సోవియెట్ యూనియన్, ఇండియా, పాకిస్తాన్, ఈజిప్టు నాయకులతో తాను ఇటీవల జరిపిన చర్చల గురించి యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో నిన్న అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్‌కు వివరించారు.

ప్రెసిడెంట్ నిక్సన్‌తో టిటో రెండు పాట్లు రహస్య చర్చలు జరపవలసి వుంది, ఇందులో మొదటి దఫా చర్చలు నిన్న జరిగాయి.

సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బ్రెజెన్‌వ్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌తో జరిపిన చర్చలపై టిటో వెలిబుచ్చిన అభిప్రాయాలపట్ల నిక్సన్ ఆసక్తి కనబరిచినట్లు తెలుస్తున్నది.

రెండవదఫా సంభాషణలు ముగిసిన తరువాత శనివారంనాడు సంయుక్త ప్రకటన వెలువడగలదని అనుకుంటున్నారు.

వైట్ హౌస్‌కు ప్రెసిడెంట్ టిటో వచ్చినప్పుడు ఆయనకు ప్రెసిడెంట్ నిక్సన్ సాగతం చెబుతూ రెండు దేశాల మధ్య సంబంధాలను పటిష్టం చేయగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

ప్రెసిడెంట్ టిటో "ప్రపంచ అగ్ర నాయకులలో ఒకరు" అని నిక్సన్ వర్ణించారు.

నిక్సన్ స్వాగతానికి ప్రెసిడెంట్ టిటో సమాధానం చెబుతూ, "సంప్రతింపుల యుగం"లో కొత్త పోకడలకు, అవగాహనకు తాము అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు.

"అలీన రాజ్యాల సమావేశం తరచుగా జరగాలి"

ప్రపంచ పరిస్థితి అధ్వాన్నంగా వున్నదని, ఈ పరిస్థితులు అంతర్జాతీయ పరిస్థితి మెరుగుపరచడానికి ఎంతవరకు తోడ్పడగలమన్న విషయాన్ని పరిశీలించడానికి తరచుగా అలీన రాజ్యాల మంత్రులన్నాయి లేదా ప్రతినిధులన్నాయి సమావేశం జరగాలని యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో సూచించారు.

అమెరికన్ సీ.బీ.ఎస్. టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సమితిలో విలీనమైనదాకా ఇటీవల సమావేశమైనప్పుడు అలీన దేశాలు మరింత చురుకుగా పనిచేయాలని వ్యక్తమైనదని ఆయన అన్నాడు.

అలీనదేశాలను "ఒక వస్తువు"గా ఏర్పాటు చేయాలని తాను భావించడం లేదని, ఎందువల్లనంటే అది ఒక "కూటం" కాగలదని టిటో అన్నాడు.

ఇజ్రాయెల్‌తో పోరాటంలో ఈజిప్టును, కాందిశీకుల సమస్యపై పాకిస్తాన్‌ను అలీన రాజ్యాలు గట్టిగా సమర్థించలేకపోయినవని టిటో అంగీకరించాడు.

అలీన దేశాలు సమస్పరం సహకరించుకొంటూ ఇంకా మరింత చురుకుగా పనిచేయాలని ఆయన చెప్పాడు.

ఢిల్లీలో వి యుగోస్లావియా దౌత్య కార్యాలయం ప్రెసిడెంట్ టిటో ఇంటర్వ్యూలో రెండవ భాగం విడుదల చేసింది. మొదటి భాగాన్ని మొన్ననే విడుదల చేశారు.

ఉథాంట్‌కు ఇండియా సమాధానం

శ్రీమతి గాంధి న్యూయార్క్ రాగానె అందజేయదచ్చునట

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 29— పాకిస్తాన్‌తో ఎర్పడిన సంక్షోభంలో మధ్యవర్తిత్వం నెరపగలనని సూచిస్తూ ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఎంపిన లేఖకు ఇండియా సమాధానాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తీసికొని రావచ్చునని నిన్న రాత్రి ఇక్కడి దౌత్యవర్గాలు సూచించాయి.

శ్రీమతి గాంధి వచ్చేవారాంతంలో అమెరికాను సందర్శించవచ్చునని.

అక్టోబర్ 20 వ తేదీన శ్రీమతి గాంధికి, ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ వేర్వేరుగా పంపిన సందేశాలలో తాను మధ్యవర్తిత్వం వహించడానికి సంసిద్ధంగా వున్నట్లు ఉథాంట్ తెలియ జేశారు.

ఉథాంట్ నాయకులకు ఉథాంట్ పంపిన ఒకే విధమైన సందేశాన్ని క్రితంటి బుధవారం ఇక్కడి ప్రకటించారు.

భారత దౌత్య ప్రతినిధి శ్రీ సమర్ సేన్ నిన్న ఉథాంట్‌ను కలుసుకొని, ఇండియా-పాకిస్తాన్ పరిస్థితి గురించి చర్చించారు. శ్రీ సేన్ భారతదేశానికి పునరుద్ఘాటించారు. తూర్పు బెంగాల్ పరిస్థితి విషయంలోనే సమితి కార్యకర్తల మధ్యవర్తిత్వం అవసరమని ఆయన స్పష్టంచేశారు.

తూర్పు బెంగాల్‌లో మామూలు పరిస్థితి నెలకొన్న తర్వాతనే లక్షలాది బంగ్లాదేశ్ శరణార్థులను స్వదేశానికి తిరిగి పంపే విధయాన్ని గురించి చర్చించడానికి భారతదేశం సంసిద్ధం కాగలదని ఆయన విశదం చేశారు.

పారిస్‌లో సోవియెట్ వ్యతిరేక ప్రదర్శన

పారిస్, అక్టోబర్ 29— "రష్యాలో యూదులకు స్వేచ్ఛ" అన్న నినాదాలతో అలలు చేయబడిన దాదాపు రెండువేల మంది నిన్న పారిస్ జిల్లాలో రెండుగంటలపాటు ప్రదర్శనలు జరిపారు.

ప్రాచ్యలో అరురోజులపాటు అధికార రీత్యా పర్యటించడానికి గత సోమవారం సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి బ్రెజ్నెవ్ ఇక్కడకు వచ్చినప్పటినుంచి ఇంతపెద్ద ప్రదర్శన ఎన్నడూ జరగలేదు.

రసాయనాల ఫ్యాక్టరీ

(1 వ పేజీ తరువాయి)

ఉత్పత్తికి హర్దియా వద్ద ఫ్యాక్టరీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తున్నదని నేటి చెప్పారు.

ముడి వస్తువుల ఉత్పత్తి ధర ఎక్కువగా ఉందని అంగీకరించి, ఉత్పత్తి పడుకుల ధరలు తగ్గించడానికి పారిశ్రామిక వేత్తలు సిద్ధమైతే ముడి సరుకుల ధరలు తగ్గించే సమస్యను గురించి ప్రభుత్వం పరిశీలించడానికి సిద్ధంగాఉంటుంది అయిన చెప్పారు.

శ్రీ జె. చొక్కారావు ప్రసంగం

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు కార్యాలయ భవనానికు ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కువ రసాయనిక పరిశ్రమలు ఏర్పాటుచేయవచ్చునన్నారు

ఈ సమస్యను పరిశీలించడానికి నిపుణుల సంఘాన్ని నియమించవలసి ఉందన్నారు.

రాష్ట్రంలో వున్న రసాయనాల పరిశ్రమలో ఎక్కువ భాగం ఆల్కహాల్ ప్రాతిపదికపై ఏర్పాటుచేసినవని గురించేసి ఎక్కువ ఉత్పత్తి తగ్గుదల వల్ల ఆల్కహాల్ కొరత ఎర్పడిందని చెప్పారు.

విద్యుచ్ఛక్తి రెట్లను గురించి, రెగ్యులర్ సప్లయిగురించి విద్యుచ్ఛక్తిబోర్డు చైర్మన్‌తో తాను చర్చలు జరిపానని పరిశ్రమలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని అయిన హామీ యిచ్చారని శ్రీ చొక్కారావు చెప్పారు.

తొలుత శ్రీ ఎం. అనంతం మధ్య అతిథులకు ఇతరులకు స్వాగతం చెప్పారు.

విసోర్ ఎం. నిగమ్, కార్పొరేటర్ కూడా ప్రసంగించారు.

డెక్కన్ క్రానికల్ పత్రిక శ్రీ ఎన్. కృష్ణస్వామి పండిన సమర్పణచేశారు.

ముక్తివాహిని దాడులలో పాక్ నౌకలకు నష్టాలు

ముదస్సర్, అక్టోబరు 29— ముక్తివాహిని గెరిల్లాల దాడుల పరిణామంగా పాకిస్తాన్ నౌకా దళం కడచిన కొంతకాలంగా క్రమ్యపుత్ర నది మీద తన యుద్ధ నౌకలను ప్రయోగించడంలో ఎదుర్కొంటున్న పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తున్నది. కన్న బోగా సమీపాన బ్రహ్మపుత్రమీద ముక్తివాహిని రహస్యమైనదిగా ఒక పాకిస్తాన్ గన్‌బోటుపై దాడిచేసి, విధ్వంసం చేయగా కొందరు పాకిస్తాన్ నావికులు విహతులైనారు.

పాకిస్తాన్ సైన్యంలో గెరిల్లాల సంఘర్షణ

క్రిందటి మంగళవారం ఖుల్నా జిల్లాలో ఖి సత్కిరా సబ్ డివిజన్‌లో 100 తమ కాల గ్రామంపై పాకిస్తాన్ సైన్యం దాడిచేయగా బంగ్లాదేశ్ గెరిల్లాలు ప్రతిఘటించారు ఈ సంఘర్షణలో ఎనిమిది మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. అక్టోబర్ 21వ తేదీన కొమిల్లా జిల్లాలోని పార్థనపి ప్రాంతంలో కమాండోలు పాకిస్తాన్ సైనికులపై మెరుపుదాడి చేసి 37 మందిని హతులను కావించారు. అదే రోజున అదే జిల్లాలో ఖాబ్రాస్ శ్రీపూరు ప్రాంతాలలో శత్రు సైనికులకు, గెరిల్లాలకు మధ్య రెండుగంటలపాటు సంఘర్షణ జరిగింది ఈ సంఘర్షణలో 50 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. నిక్కుమంది క్షతగాత్రులైనారు. ఇద్దరు ప్యాటాంక్యాలు ప్రాణాలు కోల్పోయారు. బరిసాల్ ప్రాంతంలో ముక్తివాహిని దాడులను అణచివేయడానికి పాకిస్తాన్ సైన్యం, నౌకాదళం సంయుక్తంగాచేసిన ప్రయత్నాలను బంగ్లాదేశ్ విమోచనబలాలు సమ్మె కావించాయి

రాజ్‌షాహి జిల్లాలో సంఘర్షణలు

కృష్ణగర్, అక్టోబర్ 29— రాజ్‌షాహి జిల్లాలో ఇస్లాంపూరు, నరేంద్రపూరు ప్రాంతాలలో మొన్న రాత్రి రెండు పాకిస్తాన్ సైనిక స్థావరాలపై బంగ్లాదేశ్ ముక్తివాహిని దాడులు చేయగా కనీసం 12 మంది పాకిస్తాన్ సైనికులు హతులైనట్లు తెలుస్తున్నది. ముక్తివాహిని మర్తుకాలతో, హెవ్రాలతో పాకిస్తాన్ సైనిక స్థావరాలపై ముప్పేట దాడి జరిపినట్లు. దాదాపు 40 బిహారీలు పోలీసు జరిగిన తర్వాత ముక్తివాహిన తిరిగి తన శిబిరాలకు సురక్షితంగా చేరినట్లు సరిహద్దు ఆవలినుంచి అందిన వార్తలు తెల్పుతున్నాయి.

ధాకా బాంబు పేలుడు సంఘటనలలో ముగ్గురి మృతి

ధాకా, అక్టోబర్ 29— ధాకాలో ఈ వారం సంభవించిన పెక్కు బాంబు పేలుడు సంఘటనలలో ముగ్గురు అతిథులు గాయపడినట్లు, అందులో ఒకరికి తీవ్రమైన గాయాలు తగిలినట్లు, ఒక పాకిస్తాన్ ప్రధానోపాధ్యాయుని గృహం నష్టమైనట్లు తెలుస్తున్నది.

ప్రతి తూర్పు బెంగాల్ బస్తీలో 30 శాతం జనాభా భాళీ

న్యూయార్క్, అక్టోబరు 29— తూర్పు బెంగాల్‌లోని ప్రతి పట్టణం మార్చి పూర్వపు జనాభా దాదాపు 30 శాతంవరకు ప్రస్తుతం కనిపించడంలేదని ధాకానుంచి వచ్చిన ఒక వార్తను నిన్న వాషింగ్టన్ పైప్సు ఎజెన్సీ ప్రకటించింది.

పట్టణాలలో భయోత్పాతం కొంత తగినప్పటికీ, గ్రామ దహనం, దోపిడీలు కొనసాగుతున్నాయని. తూర్పు పాకిస్తాన్ బెంగాలీలను, పశ్చిమ పాకిస్తాన్ దురాక్రమణ సైన్యానికి మధ్య వరసగా ఘర్షణ, విద్వేషాలు ఏ మాత్రం తగ్గలేదని తన విలేకరి ధాకానుంచి పంపిన రిపోర్టును వాషింగ్టన్ పైప్సు పత్రిక ప్రచురించింది.

మార్షల్ లా అధికారులు బెంగాలీలపై విరుచుకుపడి వారిపై నేరాలను మోపి, తీవ్రదండన విధిస్తున్నట్లు కూడా ఈ పత్రిక వెల్లడించింది.

"ఒరిస్సా మంత్రివర్గంలో చేరే సమస్య లేదు"

శ్రీ బిజూపట్నాయక్ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 29— తాను కొత్త కాంగ్రెసులో కాని, ఒరిస్సా మిశ్రమ మంత్రివర్గంలో కాని చేరాలని భావించడం లేదని ఉత్కళ కాంగ్రెస్ నాయకుడు శ్రీ బిజూ పట్నాయక్ నిన్న ఇక్కడ చెప్పారు.

స్వతంత్ర, ఉత్కళ కాంగ్రెసు భాగస్వాములుగా వున్న ఒరిస్సా మిశ్రమ మంత్రివర్గం పరిస్థితి ఆ స్థితంగా లేదని ఆయన చెప్పారు.

మంత్రివర్గం పనిచేసే తీరువల్ల రెండుపార్టీలు ఒక అంగీకారానికి వచ్చినవని. అది సాధ్యంగా పని చేస్తున్నదని ఆయన చెప్పారు.

ఒరిస్సాలో కొత్త కాంగ్రెసుకు చెప్పుకోదగినంత నాయకత్వం లేదని మరొక ప్రశ్నకు ఆయన బదులు చెప్పారు.

ఒరిస్సా కొత్త కాంగ్రెసు పార్టీలో ప్రజల విశ్వాసం పొందగల్గిన వ్యక్తి ఒక్కడుకూడా లేరని శ్రీ పట్నాయక్ పేర్కొన్నారు.

జనవాక్యం

ఉపాధ్యాయ కళాకారులు

ఉపాధ్యాయులలో వాయిద్య, నృత్య, గాన, రచన తదితర లలిత కళలలో అపారమైన ప్రావీణ్యంకల కళాకారులు వున్నారు. తగిన వ్యక్తి, గుర్తింపు ప్రోత్సాహం లేక వారి కళా శక్తులు వినియోగానికి, విద్యార్థులకు బహుళంగా ఉపయోగపడడం లేదు. తమ కళా శక్తులు నిరుపయోగమవుతున్నాయనే నైరాశ్యం వారికి వున్నది. వెలుగులోకి రావలసిన వారి తపన.

ఉపాధ్యాయులలో వున్న కళాకారులను సంఘటిత పరచి వారి కళాకౌశలాలను సమాజానికి, విద్యార్థులకు ఉపయోగపడే రీతిగా చేయడానికి రాష్ట్

చతుర్థ ప్రణాళికపై మధ్యంతర సమీక్ష

మద్రాస్, అక్టోబర్ 28 —

చతుర్థ ప్రణాళికలో తలపెట్టిన పరిశ్రమల స్థాపనకు వ్యయం పెరుగుదలవల్ల చాల పరిశ్రమల స్థాపన అయిదవ ప్రణాళికలో పడిపోయే పరిస్థితి ఏర్పడగలదని అధికారరీత్యా అంచనా వల్ల తెలుస్తున్నది.

చతుర్థ ప్రణాళికలో పరిశ్రమలు, ఖనిజాల పరిస్థితిపై అధికారరీత్యా జరిగిన మధ్యంతరం పరిశీలనలో ఈ విషయం తెలిసింది.

"చతుర్థ ప్రణాళికలో నెలకొల్పడం ఇప్పటికి సాధ్యంకాకపోయిన పరిశ్రమల తర్వాత ప్రయోజనాలు ఈ ప్రణాళికలో పొందడం సాధ్యం కాదు" అని ఆ పరిశీలనలో తెలిసింది.

ఉక్కు, నాన్-ఫెరస్ లోహాలు, ఎరువుల వంటి వాటి ఉత్పత్తి విషయంలో ప్రణాళికా లక్ష్యాలను సాధించడంలో కొరత వుంటుందని, అయితే, అయిదవ ప్రణాళిక మొదటి సంవత్సరంలోనో, రెండవ సంవత్సరంలోనో ఆశించిన లక్ష్యాలను సాధించడం సంభవమని తెలుస్తున్నది.

1970-71 లో పారిశ్రామికోత్పత్తి పెరుగుదల రేటులో మాంద్యం 3.5 శాతం ఏర్పడడానికి ఉక్కు, వ్రత్తి ఉత్పత్తులలో కొరత కారణమని మధ్యంతర సమీక్షవల్ల తెలుస్తున్నది.

ఆహారధాన్యాలు

1968-69 ఉత్పత్తితో పోల్చినా పై చతుర్థ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో ఆహారధాన్యాల ఉత్పత్తి పరిస్థితి బాగా తృప్తికరంగా వుంది.

అయితే 1970-71 లో 9 కోట్ల 80 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తిచేయాలన్నది లక్ష్యం కాగా, వరిలం కుడి ఎడమగా తక్కువగా వున్నదని పరిశీలనలో తెలియవచ్చింది.

రసాయనిక కమ్యూనికేషన్లు

చతుర్థ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో రసాయనిక, కమ్యూనికేషన్ల రంగంపై 954 కోట్ల 40 లక్షల వ్యయం కాగలదని ఈ అంచనాలో తెలుస్తున్నది.

చతుర్థ ప్రణాళిక మొత్తంలో ఈ రంగంపై 3237 కోట్లు వ్యయంచేయాలని లక్ష్యం.

రాష్ట్రాలకు గ్రాంటులు

చతుర్థ ప్రణాళికలో రాష్ట్రాలకు 6676 కోట్ల రూపాయల గ్రాంటు ఇవ్వాలన్నది కాల్పనిక కర్తవ్యం.

అయితే, ప్రణాళికలో ఈ మొత్తం 6616 కోట్లుగా పేర్కొనబడింది

ప్రణాళికా సంఘంలోని అధ్యయన బృందం రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిపై వేసిన అంచనాలో ఈ మొత్తం 7250 కోట్ల రూపాయలు వుండాలని సూచిస్తున్నది.

పశ్చిమ ఆసియాపై అమెరికా సూచనకు ఈజిప్టు తిరస్కృతి

మాస్కో, అక్టోబర్ 28 — పశ్చిమ ఆసియా సమస్యపై శాంతికాలిక ఒప్పందం చేసుకోవాలన్న అమెరికా సూచనను ఈజిప్టు తోసిపుచ్చింది సోవియెట్ యూనియన్ నేడు ప్రకటించింది.

సోవియెట్ అధికార వార్తా సంస్థ టాస్ న్యూయార్క్‌నుంచి ఒక వార్త పంపిస్తూ, "ఈజిప్టుకు అమోదయోగ్యం కాని షరతులపై పెత్రోవ పట్టించే తర్వ"గా అమెరికా ఈ ప్రతిపాదన చేసినదని వ్యాఖ్యానించింది.

12 సంవత్సరాలు పయనించిన కార్డు

జాంషెడ్, అక్టోబర్ 28 — 103 కిలోమీటర్లు పయనించడానికి పోను కార్డుకు 12 సంవత్సరాల నెలా 20 రోజులు పట్టింది.

అయిదుపైసల పోను కార్డును 1959 సెప్టెంబరు అయిదవ తేదీన రాజకోటలో మెస్సర్స్ రతిలాల్ త్రికమదాస్ కంపెనీకి పోస్టుచేయగా 1971 అక్టోబర్ 25 వ తేదీన బట్వాడా జరిగింది.

అయితే తంతితపాలా శాఖ పదిపైసల బేరింగ్ పన్నులు చేయలేదు.

సర్వోదయ ఉద్యమంలో మూడో ముఠా రాజకీయాలు

శ్రీ జయప్రకాశ్ ఆందోళన

భోపాల్, అక్టోబర్ 28 — ఆఖరుకు సర్వోదయ ఉద్యమంకూడా కొన్ని రాష్ట్రాలలో ముఠా రాజకీయాల అగ్నిగుండం అయినందుకు సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ నేడు విచారాన్ని ప్రకటించారు.

అఖిల భారత సర్వ సేవా సంఘం నాలుగు రోజుల మహాసభను ప్రారంభిస్తూ, దేశంలో రాజకీయాలు కొత్తదారిలో అక్రోశికి చేరుకున్నాయని, అధికారాలలో వున్నవారు ఎవరు ఏమైనా సరే అన్ని విధాల పదవులకే అంటిపెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నట్టు కన్పిస్తున్నదని, తమకు వ్యతిరేకులై నవారికి ఓటుచేసిన, తమకు వ్యతిరేకంగా ఓటు చేసిన ప్రజలపై బాధ్యతాయుతమైన ప్రయోగించే స్థితికి దిగజారారని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విమర్శించారు.

అధికారంలో వున్నవారికి దనంతో ప్రజలను అవినీతిపరులుగా చేసే అపారమైన శక్తి కలదని సర్వోదయ నాయకుడు అన్నారు.

శ్రీనగర్‌లో బ్లాకౌట్

శ్రీనగర్, అక్టోబర్ 28 — శ్రీనగర్‌లో నేడు ప్రమాదకరంగా బ్లాకౌట్ విధ్యంసం జరిగింది.

భారత, పాకిస్తాన్‌లను సమానంగా పరిగణించే దేశాలపై ఇందిర విమర్శ

వియన్నా, అక్టోబర్ 28 —

బంగ్లాదేశ్ సమస్య విషయంలోను, సరిహద్దులలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి పట్ల ఇండియా, పాకిస్తాన్‌లను సరిసమానంగా పరిగణిస్తున్న దేశాలను ప్రధాని శ్రీమతి ఇందిర నేడు తీవ్రంగా విమర్శించారు.

ఇండో-పాకిస్తాన్ సరిహద్దులకు ఇరువైపుల సైనిక దళాల ఉపసంహరణ జరగాలంటూ సలహా ఇచ్చే దేశాలను ఆమె విమర్శించారు. పాకిస్తాన్ సైనిక దళాలు సరిహద్దులకు వస్తున్నవుకు ఎందుకు మౌనంగా వున్నారని ప్రధాని ఇందిర సలహాలు ఇచ్చే దేశాలను ప్రశ్నించారు.

"అప్పుడు బహిర్యాత్మ సమితికాని ప్రపంచ దేశాలుకాని ఎందుకు ఆందోళన చూపలేదు" అని ఆగ్రహంతో అడిగారు.

"ఆత్మరక్షణకోసం మేము సైనిక దళాలను తరలించినవుకు ఆందోళన కలిపించింది" అని ఆమె నిశితంగా విమర్శించారు.

ఆస్ట్రియాలో మూడు రోజులపాటు పర్యటించిన అనంతరం లండన్ వెళ్ళబోతూ విలేకరుల సమావేశంలో ఆమె అలా అన్నారు.

ఈ సమావేశానికి విలేకరులు క్రిక్కిరిసి హాజరైనారు.

ప్రధాని ఇందిరకు ప్రశ్నలు వేసినవారిలో చాలవరకు బ్రిటిష్, అమెరికన్ పత్రికల విలేకరులు వున్నారు.

పాకిస్తాన్ యుద్ధ ప్రమాదాన్ని కలుగజేస్తున్న తరుణంలో ఇండియాకు రాజకీయ స్థాయిలో కలుగుతున్న వత్తిడివంటి వత్తిడికి ఏ దేశం తట్టుకొనగలదని ప్రధాని ఇందిర ప్రశ్నించారు.

"మేము చూపిస్తున్న ఈ విగ్రహానికి శేషం మాటలో ప్రకంపనలు లభిస్తున్నాయి అని ఆమె అన్నారు.

పాకిస్తాన్ వందలు వేల ప్రజలపట్ల కాక లక్షలాది ప్రజలపట్ల మహాపరాధం చేసిందని, వది లక్షలమందికి పైగా ప్రజలు దయిపోయారని ఆమె పేర్కొన్నారు.

"దీనికి ప్రపంచం ఎవరి చెబుతుంది?" అని భారత ప్రధాని అడిగారు.

ముజిబుర్ రహమాన్ గురించి, బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారం గురించి అడుగగా ఆమె ఇలా అన్నారు:

"ముజిబుర్ రహమాన్ వదిలివంగా వున్నారో, లేదో మాకు తెలియదు. ఆయన బ్రతికే వుంటే సంధానాలు ఆయనతోనే జరిగేవి. పరిష్కారం కూడా సాధ్యమయేదేమో."

బంగ్లాదేశ్ శరణార్థులు స్వదేశం వెళ్ళేటట్టు చూడాలన్న ఇండియా దృఢ నిశ్చయంపై ఆమె వక్కాణించారు.

తమ ప్రజలకే పేరైన జీవితాన్ని ప్రసాదించడంలో కష్టాలను ఎదుర్కొంటున్న ఇండియానుంచి విరుచేదదేశం శరణార్థులను భరించడంలేదని శ్రీమతి ఇందిర అన్నారు.

తూర్పుబెంగాల్‌లో ఘోరకృత్యాలు జరుగుతూండగా శరణార్థులు స్వదేశానికి వెళ్ళలనడం సత్యదూరమని ఆమె పేర్కొన్నారు.

ఇండియాపట్ల ఆస్ట్రియా సానుభూతి

ప్రధాని ఇందిర కృతజ్ఞతలు

వియన్నా, అక్టోబర్ 28 — "ఈ పరిస్థితిలో భారత దేశాన్ని సమర్థిస్తున్నందుకు, అవగాహన చేసుకున్నందుకు, ఆస్ట్రియాకు ఇండియా కృతజ్ఞత తెలియజేస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిర ఆస్ట్రియా ఛాన్సలర్ డాక్టర్ బ్రునో క్రెయిస్కీకి నన్ను రాత్రి తెలియజేశారు.

"ఇండియా ప్రస్తుతం అనుభవిస్తున్న కష్టాల" వల్ల ఆస్ట్రియా ప్రజల పానుభూతి, అవగాహన కలవని డాక్టర్ క్రెయిస్కీ ప్రధాని ఇందిరతో అనగా, శ్రీమతి ఇందిర కృతజ్ఞతలు తెలియజేస్తూ అలా వ్యాఖ్యానించారు.

ప్రధాని ఇందిర గౌరవార్థం డాక్టర్ క్రెయిస్కీ విందు చేశారు. ఆ సందర్భంలో ప్రధాని ఇందిర కృతజ్ఞతలు తెలియజేశారు

అనంతరం ఆమె సుమారు రెండు గంటలపాటు అతిథులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

ప్రధాని ఇందిర పర్యటన విజయవంతం సంబంధాలు పెంపొందడానికి దోహదం కాగలదని డాక్టర్ క్రెయిస్కీ అన్నారు.

రష్యానుంచి ఆయుధాలు

ప్రధాని ఖండన

వియన్నా, అక్టోబర్ 28 — పోలండ్ యూనియన్ నుంచి ఇండియా మిద్దపట్టున ఆయుధాలు కొనుగోలు చేస్తున్నదన్న ఆరోపణను ప్రధాని ఇందిరాగాంధీ ఖండించారు.

ఆదివిధంగా రష్యా నుంచి రాకెట్లు కోరిందనే వార్తనుకూడా ఖండించారు.

బంగ్లాదేశ్‌ను గురించే సమస్య

ప్రధాని ఇందిర వివరణ

వియన్నా, అక్టోబర్ 28 — బంగ్లాదేశ్ సమస్య పరిష్కారానికి ఇండియా బంగ్లాదేశ్‌ను గుర్తించడమే తోర్పు. దీ గుర్తించే విషయాన్ని అలోచించవలసివస్తుందని ప్రధాని ఇందిర ఆస్ట్రియాలో ప్రకటించారు.

ఆస్ట్రియా రేడియో ఇంటర్వ్యూలో ఆమె అలా అన్నారు.

వియన్నాలో ప్రధానిచే బహుమతి ప్రదానం

వియన్నా అక్టోబర్ 28 — సంవత్సరం క్రితం సమితి జ్ఞాపక వస్తు సర్వేహించిన చిత్రకళా పోటీలో బహుమతి గెల్చుకొన్న 13 సంవత్సరాల వియన్నా విద్యార్థినికి ప్రధాని శ్రీమతి ఇందిర నేడు జవహర్ లాల్ నెహ్రూ స్వర్ణ పతకాన్ని బహూకరించారు.

బహుమతి ప్రదానం అనంతరం "బాలల సంక్షేమమే" సంస్థ ప్రతినిధి ఒకరు బంగ్లాదేశ్ శరణార్థులలో బాలల సంక్షేమానికి గాను వ్యయపర్చేందుకు మిత్రం 50 వేల 600 రూపాయల చెక్కును ప్రధాని ఇందిరకు ఇచ్చారు.

నిరుద్యోగ సమస్యపై నిపుణుల కమిటీ

ఈ సంవత్సరాంతంలోగా నివేదిక సమర్పించవచ్చునట

బెంగుళూరు, అక్టోబరు 28 — నిరుద్యోగ సమస్యపై కేంద్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల సంఘం తన శాస్త్రీయ నివేదికను ఈ సంవత్సరాంతంలోగా సమర్పించవచ్చునని కమిటీ చైర్మన్ శ్రీ వి. కృష్ణమాచారి నేడిక్కడ ఒక విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

కమిటీ నిపారసులను పత్రికా ప్రకటనలో వినియోగించడం ప్రభుత్వం లక్ష్యమని ఆయన తెలియజేశారు.

కనిపిన దినపత్రికలు నియమించబడిన ఈ నిపుణుల కమిటీ ఇంతవరకు కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మైసూరులలో "ఈ భయంకర సమస్య యదార్థ పరిస్థితి తెలుసుకొనే నిమిత్తం పర్యటించింది.

మిశ్రమ ఆర్థిక విధానం

శ్రీ రఘునాథరెడ్డి వివరణ

మద్రాసు, అక్టోబరు 28 — దేశంలో ఆర్థిక దుర్గతుల నివారణకు "మిశ్రమ ఆర్థిక విధానం" సిద్ధాంతానికి కంపెని వ్యవహారాలకేంద్ర మంత్రి శ్రీ రఘునాథరెడ్డి కొత్త వ్యాఖ్యానాన్ని ప్రతిపాదించారు.

మిశ్రమ ఆర్థిక విధానాన్ని నిర్వహించడంలోను, అమలుపర్చడంలోను కొన్ని పరిమితులు పెట్టుకొన్నందు వల్ల వస్తువుల సంపత్తిలో అవసరమైన దరల పెరుగుదల సంభవించిందని ఆయన ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

కాశ్మీర్‌లో అబ్దుల్లా ప్రవేశ హక్కులు

ముఖ్యమంత్రి వివరణ

జమ్మూ, అక్టోబర్ 28 — ఇండియాతో కాశ్మీర్ ప్రతిపత్తి గురించి మౌలికమైన దృక్పథాన్ని మార్చుకోనంతకాలం షేక్ అబ్దుల్లా, మిర్జా అఫజల్ బేగ్‌లు కాశ్మీర్ ప్రవేశించడానికి గల అంక్షలను తొలగించే ప్రశ్న లేదని ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ నేడిక్కడ స్పష్టంచేశారు.

ఆయన ఒక విలేకరుల సమావేశంలో ప్రశ్నలకు సమాధానంచెబుతూ మీర్జా అఫజల్ బేగ్ ఇటీవల ఢిల్లీలో తనను కలుసుకోవడం, తనకు ఇచ్చిన ఇలు బాలదిండేలేదని చెప్పినట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అంతరంగిక భద్రత కంట్రోల్ కమిటి

పశ్చిమ బెంగాల్‌లో ఏర్పాటు

కలకత్తా, అక్టోబర్ 28 — అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లయితే సమయోచిత చర్యలు తైకొనడానికాను పశ్చిమబెంగాల్ ప్రభుత్వం అంతరంగిక భద్రతా కంట్రోల్ కమిటీని ఏర్పాటుచేసింది.

ఈ కమిటీలో 11 మంది సభ్యులు వుంటారు. అన్ని అత్యవసర సర్వీసులకు విద్యుత్ సరఫరాను సమన్వయపరిచే బాధ్యత కూడ ఈ కమిటీ స్వీకరిస్తుంది.

పౌరరక్షణ కార్యక్రమాల కంట్రోల్ రూమ్‌కు ప్రభుత్వంలోని వివిధ శాఖల అధికారులకు హోదాలైన్నతో సంబంధాలు ఏర్పడతాయి.

జిల్లా అధికారులను కూడా ఇటువంటి కమిటీలనే జిల్లా అవసరాలకు తగ్గట్టుగా కొనసాగించి ఆదేశించారు.

ఈశాన్య రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ

అస్సాం అసెంబ్లీలో సభ్యుల తీవ్ర ఆందోళన

షిల్లాంగ్, అక్టోబర్ 28 — ఈశాన్య రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ అస్సాం శాసనసభలో ఉభయ పక్షాల సభ్యులు నేడు తీవ్రమైన ఆందోళన ప్రకటించారు.

ఈ పునర్వ్యవస్థీకరణవల్ల భద్రతకు భంగంకలగడమేకాక, అభివృద్ధి దృష్ట్యా గల ఇతర సమస్యలు ఏర్పడగలవని సభ్యులు అభిప్రాయపడారు.

1971 వ సంవత్సరం ఈశాన్యప్రాంతాల పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ సందర్భంలో సభ్యులు ఆందోళన ప్రకటించారు.

మంత్రులకు కనీసపు అర్హతలు

కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

మద్రాసు, అక్టోబరు 27 — మంత్రులకు "ఏ వో కనీస కొన్ని అర్హతలు" ఏర్పరుచుకోవాలని కేంద్ర ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు సూచించారు.

ఆర్థిక వ్యవహారాల మేనేజిమెంట్, పరిశోధన సంస్థ ఏర్పాటుచేసిన తొలి శిక్షణ కార్యక్రమానికి ప్రారంభోత్సవంచేస్తూ రాజకీయ నాయకులకు కూడా వృత్తి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తే బాగుంటుందని అన్నారు.

అనంతపురంలో పాలశీతల కేంద్రం

మంత్రి శ్రీ కాకానిచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" పత్రికి)

అనంతపురం, అక్టోబరు 29 — అనంతపురంలో పాలశీతల కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం గత 24 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

ఆ సందర్భంగా మాట్లాడుతూ, ఇతర ప్రాంతాలలో కొనుగోలు చేసుకునేదుకు, తమ ప్రాంతాలలోనే మంచిరకం ఎద్దులను, ఆవులను అభివృద్ధి చేసుకునే అవకాశం ఇప్పుడు లభించిందని ఆయన అన్నారు.

పాలశీతల కేంద్రాన్ని 10 నుంచి 12 వేల లీటర్ల కెపాసిటీ చిల్లింగ్ కేంద్రంగా మార్చడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ దృష్టితోనే భవనం నిర్మించడం జరిగిందన్నారు.

పాల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వివేదిక సమర్పిస్తూ, ప్రాజెక్టు నిర్మాణానికి 3.20 లక్షల రూపాయలు వ్యయం అయిందనీ, వది నెలలో నిర్మాణం పూర్తి అయిందనీ చెప్పారు.

పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ శ్రీ కమీర్ అహ్మద్ షరీఫ్, తమ శాఖ నిర్వహిస్తున్న వివిధ పథకాలను వివరించారు. రెండు సంవత్సరాలలో 46 పాల ప్రాజెక్టు పథకాలను చేపట్టినట్టు తెలియజేశారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పైతిమ్మారెడ్డి ఆ ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు. అంతకుముందు శాసనసభ్యుడు శ్రీ వెంకటరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

రాయలసీమ అభివృద్ధి సంఘం అధ్యక్షులు శ్రీ కె. వేమారెడ్డి, మాజీ మంత్రి శ్రీ జి. సి. వెంకన్న, జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ పి.వి. చౌదరి కూడా ఆ సభలో ప్రసంగించారు.

మునిసిపల్ పాలనలో తీవ్రమైన మార్పులు

ప్రజాసేవకు అవసరమని చిత్తూరులో శ్రీ మానిక్‌రావు వివరణ

("ఆంధ్రజ్యోతి" పత్రికి)

చిత్తూరు అక్టోబరు 28 — మునిసిపల్ పరిపాలనలో తీవ్రమైన మార్పులు తీసుకురావిదే అని ప్రజలకు సేవ చేయలేనని రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ ఎం. మానిక్‌రావు గత 26వ తేదీన ఇక్కడ చెప్పారు.

మునిసిపాలిటీచేసిన పౌర సమస్యలకు సమాధానం చెబుతూ ఆయన పై విషయం చెప్పారు.

సంస్థలపై నత్రమ తనిఖీ వుండదనీ, విద్యా నిర్వహణ బాధ్యతను మునిసిపాలిటీల నుంచి తొలగించాలని తాను భావిస్తున్నానన్నారు.

మునిసిపాలిటీల సమస్యలు అవగాహన చేసుకోడానికి మునిసిపాలిటీలు సందర్శించి సలహాలు సూచనలు, చేయడం సంచరిస్తానని మంత్రి చెప్పారు. మునిసిపల్ సంస్థల సమస్యలను గురించి చర్చించడానికి త్వరలో మునిసిపల్ చైర్మన్ల, కమిషనర్ల ప్రాంతీయ సమావేశాలను ఏర్పాటు చేస్తామని శ్రీ మానిక్‌రావు చెప్పారు.

అంతకు ముందు మునిసిపల్ కౌన్సిలర్ చైర్మన్ శ్రీ ఎం. ఎస్. రాజేంద్రన్ మంత్రికి స్వాగతసత్కారం సమర్పించారు. జిల్లా కలెక్టర్ శ్రీ వి. వి. రామారావు కూడా పథకాలు హాజరయ్యారు.

జిల్లా కలెక్టర్ మునిసిపల్ అధికారులు (ఎకౌంట్స్, ఇంజనీరింగ్, వాణిజ్యం, ఎస్టేటులు అభివృద్ధి శాఖల అధికారులతో కూడా మంత్రి చర్చలు జరిపారు.

"ప్రస్తుత విపత్కర స్థితిలో ఐక్యత తక్షణ అవసరం"

ఆగ్రా సమీపంలో సూరదాస్ స్మారక చిహ్నానికి శంకుస్థాపనచేస్తూ రాష్ట్రపతి శ్రీ గిరి ఉద్బోధ

ఆగ్రా, అక్టోబర్ 28 —

దేశ సుస్థిరతకు, భద్రతకు ముప్పు ఏర్పడిన పరిస్థితులలో వున్నామని, మాటలలోను, చేతలలోను సమైక్యత తక్షణ అవసరమని రాష్ట్రపతి శ్రీ గిరి నేడిక్కడ ఉద్ఘాటించారు.

ఇక్కడికి సుమారు 10 కిలోమీటర్ల దూరంలో వున్న రుంకాటలో ప్రసిద్ధ హిందీ అంధకవి సూరదాస్ స్మారక భవనానికి శంకుస్థాపన చేస్తూ ఆ సందర్భంలో అలా అన్నారు.

70 లక్షల రూపాయల వ్యయంతో సూరదాస్ స్మారకచిహ్నాన్ని నిర్మిస్తున్నారు.

ప్రస్తుతం దేశం పెక్కు సమస్యలకు, ఆందోళనలకు గురిఅవుతున్నదని, ఈ పరిస్థితులలో ఐక్యత అవసరమని రాష్ట్రపతి శ్రీ గిరి ఉద్ఘాటించారు.

జాతీయ సమైక్యతను పెంపొందించడానికి విచ్ఛిన్నకర శక్తులను మనం అణచివేయాలని, స్థానిక ప్రాంతీయ భావ, మత తత్వాలకు, అతీతమైన భారతీయతా భావాన్ని పెంపొందించుకోవాలని తాను ఆకాంక్షిస్తున్నారు.

ప్రజలను సంఘటితపరచి ఉత్కృష్టమైన, సమున్నతమైన సామాజిక దృష్టిని ప్రజలకు కలిగించాలని, జీవితాలను ఉత్తమం చేయడానికి సాహిత్యాన్ని సాధనంగా చేసేందుకు మేధావులు కృషిచేయాలని కూడా రాష్ట్రపతి సూచించారు.

"తైవాన్‌నుంచి సేనలు వైదొలగాలి"

అమెరికాకు చైనా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 28 — తైవాన్ నుంచి, తైవాన్ సముద్ర జలాలనుంచి సైనిక దళాలను, స్థావరాలను ఉపసంహరించవలసిందని అమెరికాకు చైనా విజ్ఞప్తి చేసినట్టు నిన్న ప్రకటించింది.

తైవాన్‌కు విముక్తి కలిగించడం చైనా అంతరంగిక సమస్య అని నిన్న పేర్కొన్నది. "పీపుల్స్ డైలీ" పత్రికా వార్తను ఆ రేడియో ఉటంకించింది.

తైవాన్ చైనాలో అని వ్యాఖ్యానించింది "పీపుల్స్ డైలీ" వ్రాసింది.

ప్రెసిడెంట్ టిటో వాషింగ్టన్ రాక

వాషింగ్టన్, అక్టోబర్ 28 — పశ్చిమ ఆసియా, ప్రపంచంలోని ఇతర ప్రమాదకర సమస్యలపై ప్రెసిడెంట్ నిక్సన్‌తో చర్చించడానికి యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో నేడు ఇక్కడికి రాగానే ఆయన గౌరవార్థం 21 సార్లు తుపాకులను పేల్చారు.

సమీపంలోని మేరిల్యాండ్‌నుంచి క్యాంప్ డేవిడ్‌కు హెలికాప్టర్‌లో వచ్చిన తర్వాత కార్యక్రమం దట్టమైన పొగమంచు వల్ల రద్దు అయింది. ఆయన వైట్‌హౌస్‌కు అతిథ్యం స్వీకరించారు.

టిటో ఎనిమిది సంవత్సరాల క్రితం అమెరికా సర్వటించారు. ఇప్పుడు అదు అమెరికా సర్వటించారు. ఇప్పుడు అదు రోజులపాటు సర్వటిస్తారు.

బ్రిటనిచే ఉపగ్రహం ప్రయోగం

అడిలైడ్, అక్టోబర్ 28 — స్వదేశంలో తయారైన ఉపగ్రహాన్ని బ్రిటన్ ప్రయోగించడంతో ఉపగ్రహ నిర్మాణ సదస్సుగల దేశాల కూటంలో బ్రిటన్‌కు ప్రవేశం లభించింది.

మూడు అంచెల బ్రిటిష్ బ్లాక్ యారో రాకెట్‌తో ప్రయోగించిన అనంతరం 145 పౌండ్లు బరువుగల "ప్రాస్పెరో" ఉపగ్రహం నేడు కక్ష్యలోకి ప్రవేశించినట్టు ఆస్ట్రేలియాలోని వూమెరా రాకెట్ ప్రయోగ నావరంవద్ద బ్రిటిష్ అధికారులు ప్రకటించారు.

ఇండియా రాయబారితో ఉథాంట్ భేటి

న్యూయార్క్, అక్టోబర్ 28 — సమితి కార్యదర్శి ఉథాంట్ నేడు ఇండియా రాయబారి (శ్రీ సమరీ సేన్‌ను కలుసుకొన్నారు.

తూర్పు బెంగాల్ సమస్యపై తన వలకు లేఖ వివరించడానికి ఉథాంట్ ఇండియా రాయబారిని కలుసుకొన్నట్లు భావించారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధ ప్రమాదం హెచ్చడం దృష్ట్యా సమితి జోక్యంకలుగజేసుకోవాలని న్యూయార్క్ టైమ్స్ పత్రిక సంపాదకీయం దృష్ట్యా ఉథాంట్ ఇటీ వివరణ యిచ్చినట్టు భావిస్తున్నారు.

సమితి జోక్యం ఇస్లామాబాద్ పరిధులపై వుండరాదని న్యూయార్క్ టైమ్స్ వ్యక్తపరచింది.

సమితి జోక్యంకలుగజేసుకొంటే ముందుగా పాకిస్తాన్ ప్రభుత్వం, అవామీ లీగ్ వాయకుల మధ్య జోక్యంకలుగ చేసుకొనాలని ఆ పత్రిక వ్రాసింది. అంతేగాని ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య కాదని కూడా పేర్కొన్నది.

ఇంజరంలో సమితి ఎలిమెంటరీ స్కూలు భవనం శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" పత్రికి)

కాకినాడ, అక్టోబర్ 29 — ఇక్కడికి 22 మైళ్ళ దూరాన వున్న ఇంజరంలోని సంతాయితీ సమితి ఎలిమెంటరీ స్కూలు భవనానికి తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య తనెల 23 వ తేదీ పాయంత్రం శంకుస్థాపన చేస్తూ స్కూలు భవనం నిర్మాణానికి 20 వేల రూపాయల మొత్తాన్ని ఇదివరకే మంజూరు చేసినట్లు తెలియజేశారు. ఈ స్కూలులో అదనతరగతి ప్రారంభించడానికి అనుమతి ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.

తొలుత శ్రీ సరస్వతీ యువజనసంఘం తరఫున స్కూలు హెడ్మాస్టరు శ్రీ బాబూరావు ముఖ్య అతిథి జిల్లాకలెక్టరుకు, సభికులకు స్వాగతం చెప్పారు. యువజనసంఘ అధ్యక్షులు శ్రీ దుద్దు రాజయ్య స్వాగతపత్రం సమర్పించారు. జిల్లా విద్యాధికారి శ్రీ జి. రావు కృష్ణయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ వి. అన్నారావు ప్రసంగించారు.

ఈ కార్యక్రమానికి కాళ్ళరేవు సర్పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎం. వీరయ్య చౌదరి అధ్యక్షత వహించారు. సమితి టి. డి. ఓ, శ్రీ ఆర్. వి. ఎస్. సూర్యనారాయణరాజు వందన సమర్పణ చేశారు.

నలుగురు విద్యార్థులకు శిక్షలు

సాంకేతిక పట్టుకాను ప్రిసైడింగ్ పేజ్ స్థైర్ శ్రీ కె. ఎస్.రాజా నలుగురు విద్యార్థులు, మరొక వ్యక్తి ఈ నెల 22 వ ఇక్కడ జిల్లా సెషన్స్ ఎగ్జిబిషన్ వద్ద ఒక బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి ఆమెను ఆల్లరి పెట్టారన్న ఆరోపణపై వారికి విడివిడిగా రెండు వారాలనుంచి 7 వారాల వరకు జైలు శిక్షలు, జరిమానాలు విధించారు. మూడవ టౌన్ పోలీసు సేషను సబ్ ఇన్స్పెక్టరు శ్రీ బాబూరావు కేసు గురించి సర్వాన్ని జరిపి ప్రాసిక్యూషన్లు జరిపారు.

కావలెను

ఈ క్రింది బ్రాంచి డిపాజిట్లు కట్టి వ్యవహారాలపై "ఆంధ్రజ్యోతి" దిన పత్రిక వారి పత్రికలు విక్రయించుటకు స్మాల్ వెండర్లు కావలెను.

కృష్ణా జిల్లా:	నందిగామ
	గూడూరు
	కొండపల్లి
	మచిలీపట్నం
గుంటూరు జిల్లా:	మంతెనవారిపాలెం
	పొన్నూరు
	చిలకలూరిపేట
తూర్పు గోదావరి జిల్లా:	పామర్రు
	కాకినాడ
	పిఠాపురం
పశ్చిమ గోదావరి జిల్లా:	ఏలూరు
	తణుకు

సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రజ్యోతి", విజయవాడ-2

ఒంగోలులో మహిళా, సాంఘిక సంక్షేమ శాఖ వార్షికోత్సవం

ఒంగోలు, అక్టోబరు 29 — జిల్లా స్త్రీ, సాంఘిక సంక్షేమ శాఖ ప్రథమ వార్షికోత్సవం జిల్లా కలెక్టర్ శ్రీ కె. చంద్రయ్య జిల్లా స్త్రీ సంక్షేమ శాఖాధికారిణి కుమారి కె. రుక్మిణి అధ్యక్షతన జరిగినది.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ పి. రమణారెడ్డి 80 మంది కొత్తవేట పిల్లలకు యూనిఫారం దుస్తులు బహూకరించారు.

కలెక్టరు భార్య శ్రీమతి కె. కమలాబాయి గిడుగు, గిడ్డలకొండ వుర్లు చెరువు, ఒంగోలు, కొత్తపట్నం, గ్రామాలవారికి 14 కుట్టు మిషన్లను ఇచ్చారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య ఒంగోలు, కరవది, చెన్నపట్నం గ్రామాల మహిళాసంఘాలకు రు 4,400 ల గ్రాంటును ఇచ్చారు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 44

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1971 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from East Pakistan, repatriates from Burma and Ceylon and for persons who migrated from Ea t African countries of Kenya, Uganda and United Republic of Tanzania. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well-qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms, indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genu

బంగ్లాదేశ్‌నుంచి పాకిస్తాన్ సైనికుల గెంటివేత

మూడు నెలలలో సంభవమని ముజిబ్ సోదరుని ఆశాభావం

అల్బాయిగుసి, అక్టోబర్ 28 — వచ్చే మూడు నెలలలోపు ముక్తివాహిని బంగ్లాదేశ్ నుంచి పాకిస్తాన్ సైనికులను గెంటివేయగలదనే విశ్వాసాన్ని బంగ్లాబంధు షేక్ ముజిబుర్ రహమాన్ సోదరుడు అబు నసీమ్ వ్యక్తపరచారు.

ఆయన కొన్ని విముక్తి ప్రాంతాలను సందర్శించారు. పాకిస్తాన్ సైనికులతో పోరాటంలో స్వాతంత్ర్యయోధులు అపురూప సాహసాలను ప్రదర్శిస్తున్నారని ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

ఢిల్లీలో పాక్ హైకమిషన్ ఎదుట విద్యార్థుల ప్రదర్శనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 28— పరిహాదులలో పాకిస్తాన్ సైనిక దళాలను మోహరించినందుకు, దురాక్రమణ సైనికులని ప్రదర్శిస్తున్నందుకు ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన కొందరు విద్యార్థులు నేడు ఇక్కడ పాకిస్తాన్ హైకమిషన్ ఎదుట నిరసన ప్రదర్శనలు జరిపారు.

"యాహ్యాఖాన్ నశించాలి", "ముజిబుర్ రహమాన్‌ను విడుదలచేయాలి" అన్న నినాదాలుగల బోర్డులను పట్టుకొని, నినాదాలు చేశారు.

బంగ్లాదేశ్ సమస్యపై పశ్చిమ రాజకీయ పరిష్కారాన్ని కోరుతూ ఒక వినతి పత్రాన్ని దౌత్యకార్యాలయం గేటుకు విద్యార్థులు అంటించారు.

ఇండియాలో విద్యార్థులు తమ సోదర దేశానికు బాసటగా వున్నారని, ఇండియాపై దాడిచేయడానికి యత్నించినట్లయితే త్రిప్పికొట్టవలేయగలమని పాకిస్తాన్ సైనిక నరిపాలకులకు విద్యార్థులు ఆ వినతిపత్రంలో హెచ్చరికచేశారు.

శ్రీ కాకుళం జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకి కార్యకలాపాలలో సగతి

హైదరాబాద్, అక్టోబరు 29—శ్రీకాకుళం జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకి డైరెక్టర్లు మూకుమ్మడి రాజీనామాలు సమర్పించడం వల్ల 44 ప్రాథమిక వేతన సంఘాలు దెబ్బతిన్నాయని, వేతన సంఘాల డైరెక్టరుకు ఒక ప్రతినిధివర్గం తెలియచేసింది.

డైరెక్టర్లు రాజీనామాలు చేయడంవల్ల సమావేశాలు జరుపడానికి కోరుమ్ లేని పరిస్థితి ఏర్పడింది అ ప్రతినిధివర్గం డైరెక్టరికు వెల్లడించింది.

వెంటనే సహకార కేంద్రాలు ప్రారంభించాలని, సంఘాలకు నేరుగా పెట్టుబడి డబ్బును పరవరా చేయాలని వారు డైరెక్టరును కోరారు.

కాపనపత్యులు శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ కాసిన జనవరాజులు ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు.

"ఆత్మీయక పరిస్థితి ఏర్పడితే ఇండియాకు రష్యా పూర్తి మద్దతు"

విదేశాంగ శాఖ ఎమ్.పి.ల సంప్రతింపుల సంఘం సమావేశంలో శ్రీ స్వర్ణసింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 28—

ఆత్మీయక పరిస్థితి ఏర్పడిన సందర్భంలో సోవియెట్ యూనియన్ నుంచిపూర్తిమద్దతును ఆశించవచ్చునని మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ నేడు విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పార్లమెంటు సభ్యుల సలహా సంఘం సమావేశంలో ప్రకటించినట్టు తెలుస్తున్నది.

ఇండియా, సోవియెట్ దేశాలమధ్య జరిగిన మైత్రీ ఒప్పందాన్ని గట్టిగా సమర్థిస్తూ, పాకిస్తాన్ దురాక్రమణకు దిగితే ఒప్పందంలోని అన్ని అంశాలను అమలు పరచడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

బంగ్లాదేశ్ సమస్యపై ఇండియా అంతర్జాతీయ సోవియెట్ పూర్తిగా ఏకీభవించిందని శ్రీ స్వర్ణసింగ్ తెలియజేశారు.

భారత అధికారులు, సోవియెట్ ఉప మంత్రి నిర్యాయిలా మధ్య జరిపిన చర్చలు జరిగిన అనంతరం వెలువడిన పత్రికా ప్రకటన ఇదివరకు వున్న పరిస్థితిని మించి పురోగమించడంగా విదేశ వ్యవహారాల మంత్రి వ్యాఖ్యానించారు.

దేశం తూర్పు ప్రాంతంలో కాని, పశ్చిమ ప్రాంతంలో కాని పాకిస్తాన్ దురాక్రమణ జరిపితే ఎదుర్కొనడానికి మన సైనికదళాల సర్వసన్నద్ధంగా వున్నవని శ్రీ స్వర్ణసింగ్ ప్రకటించారు.

పాకిస్తాన్‌తో యుద్ధమే వస్తే 1965 లో వున్నటువంటి పరిస్థితి ఇప్పుడు లేదని, ఇండియా బ్రిటిష్ ఆయుధాలను ఉపయోగిస్తూ వుండగా యుద్ధ సమయంలో విడిభాగాలు సరఫరాచేయడానికి బ్రిటన్ నిరాకరించిందని, ఇప్పుడు భారత రక్షణ సరికరాల పరిస్థితి బాగా మెరుగైందని అన్నారు.

పాకిస్తాన్‌తో యుద్ధమే వస్తే చైనా పాకిస్తాన్‌ను సమర్థించగలదా అని అడుగగా, ఇండియా యుద్ధం ప్రారంభించకూడదని, అయితే, పాకిస్తాన్ దాడిమీద రక్షించుకొనగలదని అటువంటి పరిస్థితిని చైనా అర్థం చేసుకొనగలదన్న ఆశాభావాన్ని శ్రీ స్వర్ణ సింగ్ వ్యక్తంచేశారు.

సమితిలో చైనా ప్రవేశం గురించి, ముఖ్యంగా ప్రవేశ రాకీయాలపై అగ్నేయ ఆసియాపై కలిగే ప్రభావం గురించి ఈ సమావేశంలో సమీక్ష జరిగింది.

చైనాతో సంబంధాలను మెరుగుపరచడానికి ఇండియా ఎందుకు చొరవ చూపించడం లేదని శ్రీ అర్జున్ అరోరా, మరికొందరు సభ్యులు ప్రశ్నించారు.

పీకింగ్‌లో మన దౌత్య స్థాయిని పెంచాలని, అక్కడ రాయబారిని నియమించాలని శ్రీ అరోరా సూచించారు.

ఇప్పుడు కూడా మన విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, చైనా ఛార్జ్-డి-అఫైర్స్‌కు మధ్య తరచు సంభాషణలు జరుగుతున్నాయని, ఉభయ పక్షాలు తమ అభిప్రాయాలు ఒకరికొకరు తెలియజేసుకొంటున్నారని, సీ.పీ.ఐ. విధ్వంసకారులు చైనా లేదా ఇండియా ప్రయోజనాలకు లేదని అనుమానాన్ని ఆయన నివృత్తి చేశారు.

అమెరికాకు చైనాతో దౌత్య సంబంధాలు లేవని, అందువల్ల చైనాతో సంబంధాలను మెరుగుపరచుకొనే ఉద్దేశం వాళ్లలో లేనిందుకు వారి ద్వారా సుస్థిర్తమైన రహస్య చర్చలు జరిపినవలసి వచ్చిందని. అయితే ఇండియాకు దౌత్య సంబంధాలు వుంటూనే వున్నందువల్ల సంభాషణ పొరబాట్లు కొనసాగుతున్నట్లు కూడా విదేశ వ్యవహారాల మంత్రి పేర్కొన్నారు.

ఈ సమావేశం అయిదు గంటలపైగా సాగింది.

విమ్లా ఎ. ఐ. సీ. సీ. సమావేశంలో బంగ్లాదేశ్ సమస్యకు ప్రత్యామ్నాయంగా పెక్కు పరిష్కారమార్గాలు సూచిస్తూ ప్రసంగించవలసిన నేటి సమావేశంలో శ్రీ స్వర్ణ సింగ్ తీర్మానమ్రంలను గుర్తుచేశారు.

తన ప్రసంగాన్ని విలేకరులు తప్పుగా వ్రాశారని, తప్పుగా వ్యాఖ్యానించారని శ్రీ స్వర్ణసింగ్ సమాధానం చెప్పారు.

బంగ్లాదేశ్ సమస్యపై తమ వైఖరిని మార్చుకొనే ప్రసక్తి లేదని తాను స్పష్టీకరించినవని, అయితే, దుష్ప్రచారం జరిగినట్టు విదేశ వ్యవహారాల మంత్రి తెలియజేశారు.

ముజిబుర్ రహమాన్‌ను విడుదలచేయాలని, ఆయనతోను, ఎన్నికైన ఇతర ప్రజాప్రతినిధులతోను పాకిస్తాన్ సంభాషణలు జరపాలని సూచిస్తూ ఐక్యరాజ్యసమితిలో తాను చేసిన ప్రసంగాన్ని కూడా శ్రీ స్వర్ణసింగ్ ఉపన్యసించారు.

ఇంతో-సోవియెట్ దేశాలమధ్య ఒప్పందం కుదరడానికి పూర్వం కూడా ఇండియా రాజకీయ పరిష్కారం కావాలనే వాంఛించిందని, బంగ్లాదేశ్ నుంచి వేవనర్ అపెంట్లికి ఎన్నికైన ప్రజాప్రతినిధులు అంగీకరించిన ఏ ఒప్పందాన్నైనా ఇండియా ఆమోదించగలదని కూడా స్పష్టీకరించింది విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ చక్రపాణికి తెలియజేశారు.

మంత్రులు దాల్ పార్లు విదేశాలలో పర్యటిస్తున్నారని, ఇవన్నీ నిర్మాణమని పార్టీ కాంగ్రెసు సభ్యుడు శ్రీ సి. డి. పాండే విమర్శించారు.

మంత్రుల పర్యటనవల్ల కలిగిన ఫలితం వివిధ దేశాలలో ఉన్నత్థాయిలో ఇప్పుడిప్పుడే బంగ్లాదేశ్ సమస్య ఆకర్షించబడుతున్నదని, పాకిస్తాన్ కు అనుకూలమని భావించబడిన దేశాలుకూడా మనకు అనుకూలమైనాయని, ఆ దేశాలు ఆకస్మికంగా మారినవన్నీ భారత ప్రభుత్వానికి లేదని శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

ఇండియా చేస్తున్న ప్రచారంవల్ల అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, సోవియెట్ యూనియన్ దేశాలు తూర్పుబెంగాల్ నుంచి వస్తున్న శరణార్థుల బాధితిని గుర్తించాయని, వారు స్వదేశానికి తిరిగి వెళ్ళడానికి తూర్పు బెంగాల్‌లో అనుకూల పరిస్థితులు ఏర్పడాలని కూడా అభిప్రాయపడ్డాయని శ్రీ స్వర్ణ సింగ్ వివరించారు.

ఎవో ఒకటి మినహా సోషలిస్టు దేశాలన్నీ బంగ్లాదేశ్ విషయంలో ఇండియాకు అనుకూలంగానే వున్నాయని ఆయన పేర్కొన్నారు.

ప్రవాసిక సంస్థలోని సభ్యులు దేశాలు తటస్థంగా వుండడం వల్ల ఇండియాకు ఇబ్బంది కలిగిందని, ఇప్పుడు దాన్ని వ్యతిరేకిస్తున్న లేబర్ పార్టీ నాయకుడు హెరాల్డ్ విల్సన్ హీత్ విధానంగా విమర్శించారు.

ఇండియా వైఖరి

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 — ఇండియా కామన్ మార్కెట్‌లో ప్రత్యక్షంగా సంబంధాలు పెట్టుకొనవలసిన ఆవశ్యకతపై భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

బ్రిటన్ కామన్ మార్కెట్‌లో చేరినందువల్ల బ్రిటిష్ మార్కెట్‌నుంచి పెద్దపన్నులు వల్ల లభిస్తున్న విదేశ మారక ద్రవ్యం నష్టాలను పూరించుకొనడానికి కామన్ మార్కెట్‌తో ఒప్పందం ఒకటే మార్గమని అభిజ్ఞవర్గాలు పేర్కొన్నాయి.

ఈ ఒప్పందం 1973 జనవరి ఒకటవ తేదీనాటికి ముందుగానే (మార్కెట్‌లో కొత్త సభ్యులు చేరడానికి గడువు) చేరాలని ఆ వర్గాలు ఉద్ఘాటించాయి.

ప్రస్తుతం కామన్ మార్కెట్‌లో ఫ్రాన్స్, ఇటలీ, పశ్చిమజర్మనీ, బెల్జియం, లక్సెంబర్గ్ నెదర్లాండ్స్ సమ్మేళనగా వున్నాయి.

కామన్ మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశం వల్ల నిత్యవసరాలపై ప్రభావం వుంటుంది. బ్రిటన్ తో ఇండియాకు ప్రత్యేక వాణిజ్య సంబంధాలు వుండడంవల్ల ఆ ప్రభావం ఇండియాపైనే అధికంగా వుంటుంది.

ఈ పరిస్థితులలో బ్రిటన్ కామన్ మార్కెట్‌లో ప్రవేశించకోయే ముందుగానే వాణిజ్య సమస్యలకు పరిష్కారం కనుగొనడానికి ఇండియా ఆసక్తి కనబర్చుతున్నది.

పారిశ్రామిక రంగం: రాజకీయవేత్తలు

ప్రవేశం పట్ల ముఖ్యమంత్రి హర్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 29—పారిశ్రామిక రంగంలో రాజకీయ వేత్తలు ప్రవేశించడం పట్ల ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు హర్షం వెలిబుచ్చారు.

ఇక్కడకు సమీపంలోని నాదారం వద్ద పారిశ్రామిక సంస్థ ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ ముఖ్యమంత్రి, రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎం. ఆనందం పారిశ్రామిక వేత్తగా మారుతున్నందుకు తాను ఆనందపడుతున్నానని చెప్పారు ఇంకా ఎక్కువమంది రాజకీయ వేత్తలు పారిశ్రామిక రంగంలో ప్రవేశించడానికి ఆయన మార్గదర్శకుడు కాగలరన్నారు. పారిశ్రామిక రంగంలోకి కూడా రాజకీయాలను దిగుమతి చేస్తారేమో తనకు తెలియదన్, ఈ రోజులలో రాజకీయాలు సర్వాంతర్యామి అయినందున అందుకు తాను భయపడుతున్నానని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ కొత్త పరిశ్రమకు శ్రీ ఆనందం మేనేజింగ్ డైరెక్టరు.

30, 31 తేదీలలో ఢిల్లీలో బ్లాకౌట్

విన్యాసాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 29—పాకిస్తాన్ యుద్ధ విమానాల దృష్యా పౌరరక్షణ ఉద్యమంలో భాగంగా 30 31 తేదీలలో ఢిల్లీలో ఒక గంటపాటు బ్లాకౌట్ విన్యాసాలు జరుపుతారు.

బ్లాకౌట్, సాయంత్ర దర్బార్ విన్యాసాలు ఆ రెండు రోజులలో సాయంత్రం ఆరు గంటల నుంచి, ఉదయం ఆరుగంటలలోపుగా ఎప్పుడైనా జరుపవచ్చు ఈ విన్యాసాలు ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంలోను, ఢిల్లీకి 64 కిలోమీటర్ల వ్యాసార్థంలోగల పట్టణాలలో జరుపబడతాయి.

ఈ విషయాన్ని పౌర రక్షణ డైరెక్టర్ మేజర్ జనరల్ కె భగవతీసింగ్ పత్రికల వారికి చెబుతూ పరిహద్దులలో ఉద్రిక్తత దృష్ట్యా ఈ విన్యాసాలకు ప్రత్యేకప్రాధాన్యం కలదని పేర్కొన్నారు.

అమెరికాలో ప్రధాని పర్యటన

సంబంధాలు మెరుగుకాగల అవకాశం

వాషింగ్టన్, అక్టోబర్ 28— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ రెండు రోజులు పర్యటనపై వచ్చే వారం ఇక్కడకు వచ్చినపుడు ప్రెసిడెంట్ నిక్సన్‌తో సంభాషణలు జరుపుతారు. ఇంకా పెక్కుసందర్భాలలో చర్చలు జరుపుతారు వీటివల్ల దెబ్బతిన్న ఇండో-అమెరికన్ సంబంధాలు మెరుగుకాగలవని రెండు దేశాలు ఆశిస్తున్నాయి.

ప్రధాని ఇందిర అధికార పర్యటనపై చివరి సారిగా 1966 లో ఇక్కడకు వచ్చారు.

భారత ఉప ఖండంలో ప్రమాదకరమైన పరిస్థితిని తొలగించడానికి పశ్చిమపాకిస్తాన్ సైనిక ప్రభుత్వంపై అమెరికా తన పలుకుబడి వినియోగించగలదని నిక్సన్ హామీ ఇవ్వగలరని అనుకొంటున్నారు.

నవంబర్ నాల్గవ తేదీన ప్రధాని ఇందిర ప్రెసిడెంట్ నిక్సన్‌తో వైట్-హౌస్‌లో మొదటి సారి చర్చలు జరుపుతారు.

"కార్పొరేషన్ నిర్మించిన ఇళ్ళపై పన్ను వేయరాదు"

హైకోర్టు డివిజన్ బెంచి తీర్పు

హైదరాబాద్, అక్టోబరు 28— తాము నిర్మించి, అద్దెకొనుగోలు పద్ధతిపై కేటాయించిన ఇళ్ళపై హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఇళ్ళ పన్ను విధించడం.

ఇళ్ళపన్ను వసూలు చేయడం కార్పొరేషన్ చిలిపిచేయాలని కోరుతూ దాఖలు చేసిన రిట్ పిటిషన్ అనుమతించి. హైకోర్టు డివిజన్ బెంచి ఆ మేరకు తీర్పు ఇచ్చింది. ప్రధాన న్యాయమూర్తి కె. సి. ఎల్. నరసింహం, న్యాయమూర్తి ఎ. జనార్దన్‌స్వామి ఆ డివిజన్ బెంచి పద్యులు.

అభివృద్ధి కార్యక్రమాలు

అమలులో మార్పు వుండదని కేంద్ర ప్రణాళికా శాఖ మంత్రి ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 28—

బంగ్లాదేశ్ శరణార్థుల రాకవలన దేశంపై పడిన అదనపు భారం దృష్ట్యా అభివృద్ధి కార్యక్రమాలను మందగమనంతో కొనసాగించే ప్రసక్తి లేదని కేంద్ర ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు పేర్కొన్నారు.

దేశం ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కొనడానికి మరింత బలోపేతంగా వుండాలని, ఆర్థిక కార్యక్రమాలపాలు అగ్గించే సమస్య లేదని ఆయన అన్నారు.

అదనపు వనరులను సమీకరించవలసి వుంటుందని వినియోగాన్ని తగ్గించుకొని, పొదుపుద్వారా పెట్టుబడిని సమకూర్చుకొనవలసి వుంటుందని కేంద్ర ప్రణాళిక శాఖ మంత్రి అన్నారు.

మద్రాసు ప్రొవిన్షియల్ కౌన్సిల్, మద్రాసు మేనేజిమెంట్ అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జాతీయ క్రమశిక్షణ, సమైక్యత అవసరమని అన్నారు.

బంగ్లాదేశ్ శరణార్థుల రాక వలన ఎదురైన సమస్య తాత్కాలికమైనదని కూడా ఆయన అన్నారు.

భటిండా జిల్లాలో ముగ్గురు పాకిస్తానీ గూఢచారుల అరెస్టు

భటిండా, అక్టోబర్ 28— కడచిన మూడు రోజులలో ఈ జిల్లాలో ముగ్గురు పాకిస్తానీ గూఢచారులను అరెస్టుచేశారు.

ఒక గూఢచారి నాపుపు వేషంలోను, మరొకరు బిష్ణుగానివలె చిరిగిపోయిన దుస్తులలోను వున్నారు. వారినుంచి వైర్లెస్ సెట్లను స్వాధీనపరచుకొన్నారు. పరికరాలు పత్రాలు లభించాయి.

పాకిస్తానీ గూఢచారులు నాథుపురూపంలోను, బిష్ణుపురూపంలోను తిరుగుతున్నారని అధికార ప్రతినిధి విలేకరులకు తెలియజేశారు.

రాష్ట్ర బి.ఎస్.టి.యు.సి. వార్షిక సమావేశం

హైదరాబాద్, అక్టోబర్ 29— రాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వార్షిక సమావేశం వచ్చే 31వ తేదీ ఆదివారం 9 గంటలకు దామోదరం సుందరయ్య భవనంలో జరుగుతుందని బి.ఎస్.టి.యు.సి. హాలులో జరుగుతుంది. ముఖ్య మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సభను ప్రారంభోత్సవం చేస్తారు. మాజీ కార్మిక మంత్రి శ్రీ జి సంజీవరెడ్డి ప్రతినిధుల సభలో ప్రసంగిస్తారు. రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు శ్రీ బి. ఎస్. మరిభాస్కర రావు అధ్యక్షతవహిస్తారు.

కొల్లూరు గ్రామంలో పాఠశాల భవనం

జిల్లా కలెక్టరుచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్గొండ, అక్టోబరు 29— కొలూరు గ్రామంవద్ద గల గురువారంనాడు పాఠశాల భవనానికి నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఓబయ్య ప్రారంభోత్సవం చేశారు. భవనం నిర్మాణానికి అయిన అయిదువేల రూపాయలను విరాళాలద్వారా, శ్రమదానం ద్వారా గ్రామ ప్రజలు ఇచ్చారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ. స్వయంగా గ్రామస్థులు పాఠశాల భవనంనిర్మించుకొనడం ఇతర గ్రామాలకు ఆదర్శప్రాయమని కలెక్టర్ చెప్పారు. ఆ ప్రాంతంలోని ఇదివరకటి పరిస్థితులు దృష్యా ప్రతి మొదలైన పెద్ద పనులను పండితులకు అప్పగించవలసిందని ఆయన వ్యవసాయదారులకు విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు యూత్ క్లబ్ కార్యదర్శి శ్రీ జన్నాపరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంగా ఆటల పోటీలు జరిపారు. పోటీలలో గెలుపొందినవారికి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ జగ్గారావు బహుమతులు పంచిపెట్టారు.

సర్పంచ్ శ్రీ కె. రంగారెడ్డి వందన సమర్పణం చేశారు.

మధ్యప్రదేశ్‌లో వర్షాలు దొరకగలవట

న్యూఢిల్లీ, అక్టోబర్ 28— మధ్యప్రదేశ్ లోని పన్నా సమీప మండలంలో తగ్గా వర్షాలు లభించే ప్రాంతాన్ని కనుగొనినట్లు భారత బ్యూరో పరిశోధన సంస్థ ప్రకటించింది.

180 మీటర్ల వ్యాసంగల ఈ ప్రాంతం మళ్ళావలసిన ప్రదేశం దిశలో రెండున్నర కిలోమీటర్ల దూరంలో వుంది.

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 19 వ మహాసభల నవంబర్ 18 వ తేదీన నాగపూర్‌లో ప్రారంభమౌతుంది.

కామన్ మార్కెట్‌లో బ్రిటన్ చేరడానికి నిర్ణయం

పెద్ద మెజారిటీతో పార్లమెంటు ఆమోదం

లండన్, అక్టోబరు 29—

యూరోపియన్ కామన్ మార్కెట్‌లో బ్రిటన్ చేరాలని బ్రిటిష్ పార్లమెంట్ గత రాత్రి పెద్ద మెజారిటీతో నిర్ణయించింది.

కామన్‌మార్కెట్‌లో చేరాలన్న ప్రభుత్వ తీర్మానాన్ని కామన్స్‌సభ 112 ఓట్ల మెజారిటీతో ఆమోదించింది, ఈ తీర్మానానికి అనుకూలంగా 356 ఓట్లురాగా వ్యతిరేకంగా 244 ఓట్లు వచ్చాయి.

కామన్స్ సభ ఇంత మెజారిటీ రాగలదని ప్రధాని ఎడ్వర్డ్ హీత్ కూడా అశించలేదు.

ప్రతిపక్షమైన లేబర్ పార్టీలో చాలామంది తమ నాయకుల ఆదేశాలను ఉల్లంఘించి, కామన్ మార్కెట్‌లో చేరికకు అనుకూలంగా ఓటు చేయడంతో ఇంత మెజారిటీ వచ్చింది.

ఈ తీర్మానంపై సభలో అతిరోషాలపాటు తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది.

ఈ తీర్మానం ఆమోదించడంతో కామన్ మార్కెట్‌లో చేరికకు సంబంధించిన ఒప్పందంపై సంతకం చేయడానికి అవకాశం కలిగింది

లార్డ్స్ సభ ఆమోదం

అంతకుముందు ఈ తీర్మానాన్ని లార్డ్స్ సభ అత్యధిక మెజారిటీతో- అంటే 451-88 ఓట్ల తేడాతో-ఆమోదించింది.

రెండు సభలలోను అత్యధిక మెజారిటీ లభించినదని విదేశాంగ మంత్రి సర్ అలెక్ డగ్లస్‌హ్యూమ్ చెప్పారు.

ఈ తీర్మానానికి కామన్స్‌సభలో దాదాపు 70 ఓట్ల మెజారిటీ రాగలదని అశించారు. కామన్స్‌సభలోని 326 మంది కన్సర్వేటివ్ సభ్యులలో 282 మంది మాత్రమే మార్కెట్‌లో చేరికకు అనుకూలంగా ఓటు చేసినట్టు అధికార లెక్కలద్వారా తెలియవచ్చింది. అంటే 44 మంది కన్సర్వేటివ్‌లు ఓటింగ్‌లో పాల్గొనకోవడంగాని, నాయకుల ఆదేశాలకు వ్యతిరేకంగా ఓటు చేయడం గాని జరిగింది.

అలాగే లేబర్ పార్టీ సభ్యులలో కూడా చీలిక కనవచ్చింది. మొత్తం 289 మంది లేబరు పార్టీ సభ్యులు 199 మంది తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేశారు. అంటే 90 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనక పోవడం లేదా తమ నాయకత్వం ఆదేశాలను ఉల్లంఘించి మార్కెట్‌లో ప్రవేశానికి అనుకూలంగా ఓటు చేయడం జరిగింది.

హీత్ ప్రసంగం

కామన్ మార్కెట్‌లో చేరిక సమస్యపై చర్చ ముగింపు సందర్భంలో ప్రధాని ఎడ్వర్డ్ హీత్ ఇలా అన్నారు:

"ఈరోజు మనం చేసిన నిర్ణయం అధిక ప్రపంచంలో రాజ్యాల బలాబలాలలో మార్పు తీసుకొని రాగలదు. ఈ ప్రభావం చాలా తరాలవరకు వుంటుంది."

తాము ప్రధానిగా వుండగా కామన్ మార్కెట్‌లో చేరిక విషయమై సంప్రతింపులు జరిపి. ఇప్పుడు దాన్ని వ్యతిరేకిస్తున్న లేబర్ పార్టీ నాయకుడు హెరాల్డ్ విల్సన్ హీత్ వితండంగా విమర్శించారు.

ఇండియా వైఖరి

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 — ఇండియా కామన్ మార్కెట్‌లో ప్రత్యక్షంగా సంబంధాలు పెట్టుకొనవలసిన ఆవశ్యకతపై భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

బ్రిటన్ కామన్ మార్కెట్‌లో చేరినందువల్ల బ్రిటిష్ మార్కెట్‌నుంచి పెద్దపన్నులు వల్ల లభిస్తున్న విదేశ మారక ద్రవ్యం నష్టాలను పూరించుకొనడానికి కామన్ మార్కెట్‌తో ఒప్పందం ఒకటే మార్గమని అభిజ్ఞ వర్గాలు పేర్కొన్నాయి.

ఈ ఒప్పందం 1973 జనవరి ఒకటవ తేదీనాటికి ముందుగానే (మార్కెట్‌లో కొత్త సభ్యులు చేరడానికి గడువు) చేరాలని ఆ వర్గాలు ఉద్ఘాటించాయి.

ప్రస్తుతం కామన్ మార్కెట్‌లో ఫ్రాన్స్, ఇటలీ, పశ్చిమజర్మనీ, బెల్జియం, లక్సెంబర్గ్ నెదర్లాండ్స్ సమ్మేళనగా వున్నాయి.

కామన్ మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశం వల్ల నిత్యవసరాలపై ప్రభావం వుంటుంది. బ్రిటన్ తో ఇండియాకు ప్రత్యేక వాణిజ్య సంబంధాలు వుండడంవల్ల ఆ ప్రభావం ఇండియాపైనే అధికంగా వుంటుంది.

ఈ పరిస్థితులలో బ్రిటన్ కామన్ మార్కెట్‌లో ప్రవేశించకోయే ముందుగానే వాణిజ్య సమస్యలకు పరిష్కారం కనుగొనడానికి ఇండియా ఆసక్తి కనబర్చుతున్నది.

ఐక్యరాజ్య సమితిలో చేరిక సమస్యపట్ల పీకింగ్ మౌనం

పీకింగ్, అక్టోబర్ 29 — సమితి పీకింగ్‌ను చేర్చుకొనాలని జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని చైనాలో రేడియో శ్రేణులద్వారా ప్రసారం చేసినా, సమితిలో చేరే సమస్యపై పీకింగ్ ప్రభుత్వం తన అభిప్రాయాన్ని ఇంతవరకు ప్రకటించలేదు.

తైవాన్‌ను బహిష్కరించాలని, చైనాకు సర్వత్వ మివ్వాలని ప్రవంద వంస్థ తీర్మానించింది ఇప్పటికి మూడు రోజులు గడిచినప్పటికి తమ ప్రతినిధివర్గం న్యూయార్క్లు ఎప్పుడు వెళ్ళమన్నదీ చైనా ప్రకటించలేదు.

అయితే కమ్యూనిస్టు పార్టీ వార్తాపత్రిక 'పీపుల్స్ డెయిలీ' తన సంపాదకీయంలో సమితి మంచి దాంగ-కై-షేక్‌ను తొలగించిన తరువాత చైనాకు చట్టబద్ధమైన హక్కు లభించినదని పేర్కొన్నారు.

జనరల్ అసెంబ్లీ ఓటింగ్‌లో అమెరికా తీవ్ర పరాజయానికి గురియైనదని ఆ సంపాదకీయంలో వ్రాశారు. ఈ సంపాదకీయాన్ని చైనా రేడియో కేంద్రాలన్నీ ప్రసారం చేశాయి.

పట్నాయక్ మరణదండన సమస్య

ఇంకా నిర్ణయం కాకపోవలేదట

హైదరాబాద్, అక్టోబర్ 29 — నక్సలైట్ నాయకుడు శ్రీ నాగభూషణం పట్నాయక్ జీవన్మరణ సమస్య ఇంకా పరిష్కారంగానే వున్నట్టు అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

క్షమాభిక్ష ప్రసాదించవలసిందిగా గాని తన మరణశిక్షను వ్యతిరేకిస్తూ అప్పీలు చేసినట్టుగాని తన కేసు తెలియదని శ్రీ పట్నాయక్ తెలియజేసినా, ఆయనభార్య సీతమ్మకు వృద్ధుడైన తండ్రి శ్రీరామమూర్తి పట్నాయక్ గవర్నర్‌కు, రాష్ట్రపతికి క్షమాభిక్ష కోరుతూ శాసనాలు పెట్టారు.

మరణశిక్షకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో అప్పీలు చేసుకొనవలసిందని మాదిరిదండం జరిగింది.

క్షమాభిక్ష ప్రసాదించవలసిందని,అప్పీలు చేసుకొనడానికి పెట్టిన దరఖాస్తులు పరిశీలనలో వుండగా మరణ శిక్షను అమలుజరపడు, ఇది ఇలా వుండగా క్షమాభిక్ష దరఖాస్తులపై రాష్ట్ర ప్రభుత్వం తన అభిప్రాయాలను ఇంతవరకు తెలియజేయలేదు.

శ్రీ పట్నాయక్‌కు జూన్ 25న మరణదండన విధించారు. అప్పటినుంచి పెక్కుమంది పార్లమెంటు సభ్యులు, లెజిస్లేచర్లు పార్వతీపురం నాయకులు మరణదండనను రద్దుచేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనే వున్నారు.

తెలంగాణాలో లారీలపై పన్ను పెంపు వాయిదా

—రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 29—

తెలంగాణా ప్రాంతంలో లారీలపై మోటార్ పన్ను హెచ్చిస్తూ అక్టోబర్ ఒకటవ తేదీనుంచి అమలులోకి రావలసిన ఉత్తరువును వాయిదావేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

తెలంగాణా ప్రాంతంలో లారీలపై పన్ను రేటును ఆంధ్ర ప్రాంతంతో సమానంగా హెచ్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ విషయం తెలంగాణా మోటారు యజమానుల కోర్కె. విషయం పరిశీలించడానికి ముఖ్యమంత్రి, రవాణా శాఖ కమిషనర్‌తోపాటు అందరికు సంబంధించిన అధికారుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. రవాణాశాఖ మంత్రి శ్రీ కె. గోపాలయ్యగారు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

చర్చల అనంతరం పన్నుల పెంపుదలను వాయిదావేయాలని ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ముఖ్యమంత్రి మోటారు యజమానుల ప్రతినిధులకు తెలియజేశారు. పన్నుల చెల్లింపు నవంబర్ ఒకటవ తేదీవరకు వాయిదా వేసి పొడిగించినట్టుకూడా ఆయన తెలియజేశారు.

ముఖ్యమంత్రి చర్యకు మోటారు యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి సయిద్ అన్వర్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్రంలో పాలపొడి ఫ్యాక్టరీ స్థాపన

ప్రతినిధి వర్గానికి ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్

మంగళగిరి మునిసిపల్ ఎన్నికల వివాదం

హైకోర్టు నే ఉత్తరువు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 29 — మంగళగిరి రిట్ పేర్కొన్న సంఘం, ఇతరులు దాఖలుచేసిన రిట్ పిటిషను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె రామచంద్రరావు విచారణకు తీసికొన్నారు.

మునిసిపల్ కౌన్సిల్ నిర్మాణం, దానికి జరిగిన ఎన్నికలు చెల్లనేరవని పిటిషనర్లు వాదాలు చేశారు.

ఈ రెండు చర్యలు మునిసిపాలిటీల చట్టం నిబంధనలకు విరుద్ధమైనవని వారు పేర్కొన్నారు.

మునిసిపల్ కౌన్సిల్‌కు జరిగిన ఎన్నికల పరిణామాలను ప్రకటించడాన్ని నిలుపుదలచేస్తూ హైకోర్టు న్యాయమూర్తి ఉత్తరువు ఇచ్చారు.

పట్టణ ఆస్తులపై పరిమితి విధింపు విచారణ కమిటి

హైదరాబాద్, అక్టోబర్ 29 — పట్టణ ఆస్తులపై పరిమితి విధింపు విచారణ కమిటీ వచ్చే సవంబరు అరవ తేదీన హైదరాబాద్‌లో ఆదివారం ఉదయం 10 నుంచి 1 గంటవరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు కలెక్టర్ కార్యాలయంలో సాక్ష్యం సేకరిస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(అటవీ శాఖ)

పామిడ్లు డివిజన్ కలన వేలం నోటీసు

పశ్చిమ కలన డివిజన్ పరిధిలో పనిచేసే రాజమండ్రి ప్రభుత్వ పామిడ్లలో విల్వయింపబడిన సుమారు 100 ఘనమీటర్ల మామిడి లాట్లు వారీగా తేదీ 8.11.71న ఉదయం 8-30 గంటలకు జిల్లా ఫారెస్టు ఆఫీసు, పామిడ్లు డివిజన్, రాజమండ్రి వారి చేగాని, వారి అనుమతి పొందిన మరొకరిచేగాని బహిరంగముగా వేలం వేయబడును.

2) వేలంలో పాడదలచినవారు పాటకు పూర్వం రు. 300/- ల ధరావతు కట్టవలెను. ఒక లాటుకు హెచ్చు పాటదారుడు అయినచో, మరియొక లాటు పాడదలచిన ప్రతి లాటుకు రూ. 300/- ల ధరావతు కట్టవలెను. హెచ్చు పాటదారుడు ఆ వేలంలో పాట ముగింపు అయిన వెంటనే ధరావతుగాక, పాట మొత్తంలో 1/10 వ వంతు సొమ్ము చెల్లించవలెను. పాట సొమ్ము ధరావతుకు మించదిచో మిగిలిన సొమ్ము పాట ముగింపు అయిన వెంటనే చాలను చేయబడును. మొత్తము పాట సొమ్ముపై వచ్చు టాక్సు వెంటనే కట్టవలెను. ఇతర వివరములకు జిల్లా వారిపు ఆఫీసరు, పామిడ్లు డివిజన్, రాజమండ్రి లేక పామిడ్లు సబ్ ఫారెస్టు ప్రభుత్వ పామిడ్లు, రాజమండ్రి గారి తెలుసుకొనవచ్చును.

(సం॥) కె. సుబ్బారావు,
జిల్లా అటవీ శాఖాధికారి,
పామిడ్లు డివిజను, రాజమండ్రి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(అటవీ శాఖ)

పామిడ్లు డివిజన్ కలన వేలం నోటీసు

పశ్చిమ కలన డివిజన్ పరిధిలో పనిచేసే రాజమండ్రి ప్రభుత్వ పామిడ్లలో విల్వయింపబడిన సుమారు 900 ఘ. మీ. పేకు మరియు మామిడి జాతి కలప లాట్లు వారీగా తేదీ 18-11-71 న ఉదయం 10-00 గంటలకు, జిల్లా వారిపు ఆఫీసు, పామిడ్లు డివిజన్, రాజమండ్రి వారిచేగాని, వారి అనుమతి పొందిన మరొకరిచేగాని బహిరంగముగా వేలం వేయబడును.

(2) వేలంలో పాడదలచినవారు పాటకు పూర్వం రు. 300/- ల ధరావతు కట్టవలెను. ఒక లాటుకు హెచ్చు పాటదారుడు అయినచో, మరియొక లాటు పాడదలచిన ప్రతి లాటుకు రూ. 300/- ల ధరావతు కట్టవలెను. హెచ్చు పాటదారుడు ఆ వేలంలో పాట ముగింపు అయిన వెంటనే ధరావతుగాక, పాట మొత్తంలో 1/10 వ వంతు సొమ్ము చెల్లించవలెను. పాట సొమ్ము ధరావతుకు మించదిచో మిగిలిన సొమ్ము పాట ముగింపు అయిన వెంటనే చాలను చేయబడును. ఇతర వివరములకు, జిల్లా ఫారెస్టు ఆఫీసర్, పామిడ్లు డివిజన్ రాజమండ్రి లేక రేంజి ఆఫీసరు, ప్రభుత్వ కలప డిపో, రాజమండ్రి వారి తెలుసుకొనవచ్చును.

(సం) కె. సుబ్బారావు,
జిల్లా అటవీ శాఖాధికారి,
పామిడ్లు డివిజను, రాజమండ్రి.

వర్గీకృత ప్రకటన

టెండరు నోటీసు

తెనాలి మండలాధికారి కార్యాలయం వారి ఇంటు నోటీసు రు. 11-8-71 న తేదీన ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటించిన ప్రకారము మరమ్మత్తు పనులకు టెండర్లు తీసికొనుటకు కాలపరిమితి ది. 15-11-71 వరకు పొడిగించబడినది.

(Sd.) సి. రామయ్య,
డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసరు,
తెనాలి

"ప్రధాన వాగ్దానాల బండారం"

ప్రజలు గుర్తిస్తున్నారని జనసంఘ నాయకుని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 29 — గత మార్చి నెలలో జరిగిన ఎన్నికలకు ముందు ప్రధాని చేసిన వాగ్దానాల బండారాన్ని దేశ ప్రజలు గుర్తిస్తున్నారని భారతీయ జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సుందర్ సింగ్ భండారి విన్న ఇక్కడ చెప్పారు.

ఇక్కడి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ఆయన ఈ విషయం చెప్పారు. కొత్తగా ఉపాధికి అవకాశాలు కల్పించడంలోను, ధరల పెరుగుదలను అరికట్టడంలోను ప్రభుత్వం విఫలం కావడంతో ప్రజలలో పూర్తిగా నిరాశ కలిగిందని ఆయన చెప్పారు. వచ్చే రాష్ట్ర శాసనసభకు ఎన్నికలలో దీని ప్రభావంతప్పని పరిగా ఉంటుందని శ్రీ భండారి చెప్పారు.

జనసంఘానికి సంబంధించినంత వరకు ఎన్నికల పొత్తులకు వ్యతిరేకంగా నిర్ణయించిందని ఆయన అన్నారు. స్వతంత్రపై అధికారపక్షం తమ పార్టీ పోటీ చేస్తుందన్నారు. అయితే, స్థానిక పరిస్థితులను బట్టి కొన్ని ప్రతిపక్షాలతో సర్దుబాట్లు చేసుకొనే అవకాశం లేకపోలేదని ఆయన చెప్పారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలతోను, ముస్లిం లీగ్‌తోను, అధికార కాంగ్రెసుతోను ఏ పరిస్థితులలోను తమ పార్టీ ఎన్నికల సర్దుబాట్లు చేసుకోబోదన్నారు.

వచ్చే ఎన్నికలలో అధికార పార్టీని అధికారం నుంచి తొలగించడానికి తమ పార్టీ అన్ని విధాల ప్రయత్నిస్తుందని శ్రీ భండారి చెప్పారు.

దేశంలో అధిక సంఖ్యాకులకు బంగ్లాదేశ్ శరణార్థుల రాక ప్రధాన కారణం కాదని శ్రీ భండారి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అనంతపురం జిల్లాలో పశువీర్య సేకరణ కేంద్రం

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కాకానిచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

అనంతపురం, అక్టోబరు 29 — సింగనమల వందరాయతీ సమితిలోని రెడ్డిపల్లి గ్రామం వద్ద కేంద్రీకృత పశు వీర్య సేకరణ కేంద్రానికి ఈ మంగళవారంనాడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకట రత్నం ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ వై. తిమ్మారెడ్డి ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా కాకాని మాట్లాడుతూ, ఈ కేంద్రం నుంచి అనంతపురం జిల్లాలోని అన్ని కృత్రిమ పశుసంతతి కేంద్రాలకు, కర్నూలు, కడప జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలోని కేంద్రాలకు పశు వీర్యాన్ని సప్లయిచేస్తారని చెప్పారు.

ఈ కేంద్రం ఏర్పాటుకు రాయలసీమ అభివృద్ధి సంఘం 1.5 లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చినదని మంత్రి వెల్లడించారు. ఇంకా ఎక్కువ ప్రాంతాలకు పశు వీర్యం సప్లయిచేయడానికి ఈ కేంద్రాన్ని విస్తరించజేయాలని, మెరుగుపరచాలని అడిగిస్తున్నట్లు కూడా ఆయన చెప్పారు.

అంతకుముందు శ్రీ కాకాని ఆ కేంద్రం లోని వివిధ భాగాలను సందర్శించారు. పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ఆ కేంద్రం పని విధానాన్ని వివరించారు.

తెలంగాణాలోని నాన్ ముల్కీ ఉద్యోగులు

ప్రభుత్వానికి ఆ ప్రాంతం ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుని హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 29 — వచ్చే సవంబరు మాసాంతంలోగా తెలంగాణా ప్రాంతంలో వున్న 20 వేల నాన్ ముల్కీ ఉద్యోగుల స్థానంలో తెలంగాణావారిని నియమించడంలో ప్రభుత్వం తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుందని తెలంగాణా ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఆర్. టి. మూర్తి ఈ ఉదయం ఇక్కడ హెచ్చరించారు.

శ్రీ మూర్తి పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ, "ప్రాంతీయకరణ"పై ప్రభుత్వానికి ఇంతవరకు నిర్దుష్టమైన నిబంధనలు ఏమీ లేవన్నారు. ప్రాంతీయకరణ చేయడం చట్టం 1956 నుంచి చేయవలసి వుంటుంది. ప్రభుత్వానికి ఇది చెయ్యడం సాధ్యంకాదు. అయితే ప్రత్యేక తెలంగాణా కావాలంటున్నామని అన్నారు.

రాష్ట్ర శాసనసభకు జరిగే సాధారణ ఎన్నికలలో సమైక్యతా వాదంపై పోటీచేసే అభ్యర్థులకు తెలంగాణా ఉద్యోగులు గిట్టని గుణపాఠం చెప్పగలరని శ్రీ మూర్తి అన్నారు.

అయ్యప్పలీల, అక్టోబరు 29 — ముప్పాళ్లా శ్రీ రాజా వారిచేత శ్రీమతి గొలాపల్లి కృష్ణప్రసాద్ దివ్యతేజ పురస్కారాన్ని ఉపహరించి, కోవూరికి చెందిన ప్రముఖులు శ్రీ పంచపర్వుల వీరభద్రయ్య ద్వితీయబహుమతి చదివించి వీరభద్రయ్య ప్రతిభ గురించి వివరించి, డాక్టరు దివ్యరాయుడు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ చేపూరి వరదాచార్యులు, సహకార కార్యదర్శి శ్రీ రాయన కొండయ్య, అప్పిరెడ్డి కార్యదర్శి శ్రీ పవుర్ల వెంకటసుబ్బారావు కోశాధికారి శ్రీ కొల్లు కొలిశెట్టి రాధాకృష్ణ మరి తదితరులు కార్యక్రమాలు జరిపారు.

శ్రీ చిరంజీవి సంస్మరణ సభ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 29 — శ్రీ వాడ్లపూడి చిరంజీవి లోకంలో మరణించినా కవిగా చిరంజీవిగానే వున్నారని, వారి రచనలు తెలుగు సాహిత్యంలో మణిపూసలుగా వెలుగొందుతున్నాయని ఎలమర్తి వక్తలు విన్న "చిరంజీవి సంస్మరణ సభ"లో పేర్కొన్నారు.

హైదరాబాదు యువజన సమాఖ్య ఆధ్వర్యాన నారాయణగూడ వై. యం. సి. ఏ. హాలులో జరిగిన చిరంజీవి సంస్మరణ సభలో ప్రసంగిస్తూ వక్తలు శ్రీ చిరంజీవికి జోహారు అర్పించారు.

రాష్ట్ర యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె ప్రభాకరరావు అధ్యక్షత వహించారు.

సభలో ప్రసంగిస్తూ, చిరంజీవి రచనలు తమ హృదయంపై గాఢ ముద్రవేశాయని, వారి నాటకము ఒక దానిని త్వరలో ముద్రించి వెలికి తీయాలన్న తమ సంకల్పానికి మిత్రులు ప్రోత్సాహాన్ని ఇవ్వాలని, చిరంజీవి అముద్రిత రచనలను మిత్రులు ఎవరైనా ముద్రించడానికి ముందుకు వస్తే తాము సహాయం చేయగలుగుతామని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు అన్నారు.

సాహితీప్రతంపకులు, కమ్యూనిస్టు నాయకులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ తమకు, చిరంజీవికి వున్న మిత్రత్వాన్ని, ఆయన కవిత్వంలో వున్న మాధుర్యాన్ని వివరించారు.

ఆ తరువాత శ్రీ దాశరథి రంగాచార్య ప్రసంగిస్తూ, "వర్ణాశ్రమ ధర్మాలను వ్యతిరేకించి, రెండు ఎంద్రులలో అద్భుతంగా, పూర్ణంగా తెలుగులోకి అనువదించిన దిట్ట శ్రీ చిరంజీవి. తమకు అట్టి సమిహితులయిన వట్టికోట ఆళ్వారుస్వామి చిరంజీవి తమను వదిలిపోయారని అన్నారు.

శ్రోతలు తుమ్మల వెంకట్రామయ్య రాంటల కృష్ణమూర్తి తదితరులు ప్రసంగించారు.

తరువాత శ్రీ చిరంజీవి మరణానికి సభలో సంతాపం ప్రకటించి, ఆయన కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఒక తీర్మానం చేశారు.

విజయవాడలో పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వాముల ఆలయం

విజయవాడ, అక్టోబరు 29 — శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయ నిర్మాణ కమిటి సమావేశం శ్రీతటి పార్శ్వనాథాలయం అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా కర్నాటి వీరభద్రయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ కూనూరు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ చేపూరి వరదాచార్యులు, సహకార కార్యదర్శి శ్రీ రాయన కొండయ్య, అప్పిరెడ్డి కార్యదర్శి శ్రీ పవుర్ల వెంకటసుబ్బారావు కోశాధికారి శ్రీ కొల్లు కొలిశెట్టి రాధాకృష్ణ మరి తదితరులు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.



బల్గేరియన్ నృత్య కళాకారులు మొన్న హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రదర్శించిన "గ్రామీణ నృత్యం"లో ఒక సన్నివేశం

చిట్‌ఫండ్స్ వ్యాపార చట్టం

ఆ శాఖ డైరెక్టర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 29 — ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్స్ చట్టం 1961, గత జూలై 1 వ తేదీనుంచి అమలులోకి వచ్చిందని ఆ శాఖ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇంతవరకు చిట్‌ఫండ్ బిజినెస్ రిజిస్టరు చేయించుకున్నవారు దాదాపు తక్కువని, అందువల్ల చట్టానికి విరుద్ధంగా పెరుగుతున్న చిట్‌ఫండ్ వ్యాపారం జరిగే అవకాశం ఎక్కువ వుందని ఆయన తెలియజేశారు.

చిట్‌ఫండ్ వ్యాపారం ప్రారంభిస్తున్నట్లు సర్టిఫికెట్ తీసుకోకుండా వ్యాపారం సాగించడం కష్టమౌతుంది. ఒక సంవత్సరం వరకు జైలుశిక్షగాని, అయిదువందల రూపాయలవరకు జరిమానాగాని లేక రెండూగాని విధించవచ్చు అదేవిధంగా చిట్‌ఫండ్ వ్యవహారాలు జరపకపోవడం కూడా నేరమే అవుతుంది.

అందువల్ల, రాష్ట్రంలో చిట్‌ఫండ్ వ్యాపారం చేసేవారంతా తమ వ్యాపారంలో చట్టంలోని నిబంధనలను అనుసరించాలని ఆయన సలహా ఇచ్చారు.

చట్టవిరుద్ధంగా వ్యాపారం చేసేవారి వివరాలు అధికారులకు తెలియజేయాలని కూడా ఆయన ప్రజలను కోరారు.

"వివేకవర్ధని సదస్సుతో మాకు సంబంధంలేదు"

తెలంగాణా విద్యార్థి సమితి కన్వీనర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 29 — వివేకవర్ధనీ కళాశాలవద్ద గత ఆదివారంనాడు జరిగినదని చెప్పే తెలంగాణా విద్యార్థుల సదస్సుతో సమితికి ఎలాంటి సంబంధం లేదని తెలంగాణా విద్యార్థి సమితి కన్వీనర్ శ్రీ జి. నిరంజన్ నిన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

సమితి ఇప్పటికీ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నాయకత్వాన్ని అంగీకరిస్తున్నదని, అదు అంశాల ఎజెండాపై పూర్తి విశ్వాసంతో వున్నదని ఆయన ప్రకటించారు.

స్వార్థ దృష్టితో తెలంగాణా విద్యార్థుల వాస్తవ ప్రయోజనాలను కాకట్టు పెట్టడానికి ప్రయత్నించేవారి మోసంలో పడివలదని ఆయన తెలంగాణా విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగులకు ఉపాధి భద్రత

హైదరాబాద్ సినిమా హాల్స్ ఎంప్లాయీస్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 29 — తమ ఉద్యోగ భద్రతకు భద్రతలు తీసుకోవాలని గత ఆదివారంనాడు ఇక్కడ శ్రీ మీర్ జోఫ్ అధ్యక్షతన సమావేశమైన నగర సినిమా హాలుల ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నగరంలోని ఎక్కువ సినిమాహాలుల యజమానులు తమ సంస్థలలో కార్మిక చట్టాలను అమలుజరపకుండా పని ఎగ్గొట్టితిని గురించి వాపోవాలను మదుగుపడుతున్నారని. అందువల్ల తమకు ప్రావిడెంటు ఫండు, ఇతర లాభాలు లేకుండా చేస్తున్నారని ఉద్యోగులు తెలియజేశారు.

నగరంలోని సినిమా హాళ్లలో పని చేసేవారు సక్కగుపడడానికి లేదా తమను నష్టపరిచేయకుండా వారు కోరారు.

నవరంగ చిత్రకళా నికేతన్ వార్షికోత్సవం

చెరుకూరు, అక్టోబరు 29 — చెరుకూరు పెదకూరులోని నవరంగ చిత్రకళా నికేతన్ వార్షికోత్సవం 31వ తేదీ ఉదయం 8-00 గంటలకుంచి ఆదివారం జిల్లా పరిషత్తు హైస్కూలులో జరుగుతుందని అధ్యక్షులు శ్రీ ఎం. కోటేశ్వరరావు తెలియచేశారు.

ఈ సందర్భంగా జూనియర్ విభాగంలో చిత్రలేఖన పోటీలు ప్రదర్శనలు జరుగుతాయి. ఉత్తమ చిత్రకారులకు బహుమతులు ప్రదానం చేయబడతాయి.

శ్రీశైల దేవస్థానం బస్సు సర్వీసులు

రద్దుచేయడం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, అక్టోబరు 29 — శ్రీశైల క్షేత్ర ధర్మకర్తల సంఘం సమావేశం ఇటీవల ప్రెసిడెంటు శ్రీ కె. సి. తిమ్మారెడ్డి అధ్యక్షతన జరిగినది.

హైదరాబాదులో సమాచార కేంద్రాన్ని నెలకొల్పడానికి, బాలాజీ భవనంవంటి భవనం నిర్మాణానికి స్థల సేకరణకు శ్రీయుతులు వి. వెంకటేశ్వరరావు, జి. ఎల్. హోంబాల్, దువలవాడి వెంకట రత్నం గార్లతో కమిటీ నియమించారు.

దేవస్థానం బస్సు సర్వీసులను రద్దుచేయాలని నిర్ణయించారు. బస్సులలో యాత్రికులకు సౌకర్యాలను మరిన్ని కలిగించడానికి సిబ్బందిలో అవినీతి నిర్మూలనకు అరికట్టడానికి శ్రీయుతులు కపిలవాయి కాశీ రామశాస్త్రి, ఉప్పా దారిరెడ్డి, శృంగారపు వెంకటరమణయ్య, ఎం. గోపాలరెడ్డి గార్లతో కమిటీని నియమించి కమిటీ సభ్యులు బస్సులను ఆకస్మికంగా తనిఖీ చేసి సక్రమ పరిపాలనకు దోహదం చేయవలెనని తీర్మానించారు.

శ్రీశైలక్షేత్ర పరిధిలో, మహాత్మ్యాన్ని నిరిమా తీయడానికి ఉపనిధి కర్మాలంతో సంప్రతించి పెంపుల్ద్వారా నిర్ణయించవలెనని కూడా వీరు తీర్మానించారు.

శ్రీశైలక్షేత్రంలో నిర్మాణాల సంఘం అధ్యక్షులు శ్రీ కె. సి. తిమ్మారెడ్డి పోదులు నిర్మాణంలో నిర్మించిన భవనానికి అదనపు సౌకర్యాలను చేసి, దానిని అతిథి గృహంగా మలుచవలెనని తీర్మానించారు. ఈ భవనానికి శ్రీ తిమ్మారెడ్డి పోదులు రు. 15 వేలను చెల్లించారు. పూర్తి భవనం అందనా రు. 55 వేలు.

దేవస్థానంలో పనిచేసే అర్చకులకు ప్రస్తుతం ఇస్తున్న వేతనం రు. 150 లకు బదులు ఎల్. డి. సి. స్కేళ్ళను ఇచ్చి సర్వీసునుబట్టి వెయిటేజీకూడా ఇవ్వవలెనని నిర్ణయించారు. దీనివల్ల వేతనం నుమారు రు. 60 నుంచి రు. 100 లవరకు అదనంగా వారికి లభించగలదు.

కడచిన నెలలో దేవస్థానం ఆదాయం రు 2,83,107.34, వడ్డు రు. 48,415-98 లు.

రెబ్బవరంలో మంత్రి శ్రీ భీమారావుకు అపూర్వ స్వాగతం

విద్యుత్ సౌకర్యం కలిగించాలని గ్రామస్థుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, అక్టోబరు 29 — రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ కె భీమారావు ఇటీవల జరిపిన ఖమ్మంజిల్లా పర్యటనలో మధిర తాలూకాకు చెందిన రెబ్బవరం గ్రామాన్ని సందర్శించారు. గ్రామ ప్రజలు మంత్రి శ్రీ భీమారావుకు అపూర్వ స్వాగతం చెప్పారు. గ్రామమంతా అట్టహాసాలు, స్వాగత తోరణాలతోను అలంకరించారు. గ్రామ యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ కె. రాజేంద్రప్రసాద్ మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు. చుట్టు ప్రక్కల గ్రామాలలో కెల్లా పెద్దదైన రెబ్బవరం గ్రామానికి విద్యుద్వత్తుకి సౌకర్యం చేయవలసిన మిషన్ హాస్పిటల్ నిర్మాణం జరుగుతున్న ఈ గ్రామానికి వెంటనే విద్యుత్ సౌకర్యం కలిగించాలని గ్రామ సర్పంచ్ శ్రీ కొలిపాక రామచంద్రరావు మంత్రి శ్రీ భీమారావుకు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.

మంత్రి శ్రీ భీమారావు తమ ప్రసంగంలో హరిజనులకు గిరిజనులకు ప్రభుత్వం కలిగిస్తున్న సౌకర్యాలను వివరించి, గ్రామస్థులకు కూడా అర్థమయ్యేలా వివరించారు.

మరణించిన తరగరులు

నందిగామ, అక్టోబరు 29 — జిల్లా వెనుక జరిగిన తరగతుల సమావేశ మందు కొత్త పేటలో సెంట్రల్ బ్యాంకు దగ్గరలో నవంబరు ఒకటవ తేదీ ఉదయం రెండుగంటల సమయంలో జిల్లా పరిషత్తు హైస్కూలులో జరుగుతుందని అధ్యక్షులు శ్రీ ఎం. కోటేశ్వరరావు తెలియచేశారు.

ఈ సందర్భంగా జూనియర్ విభాగంలో చిత్రలేఖన పోటీలు ప్రదర్శనలు జరుగుతాయి. ఉత్తమ చిత్రకారులకు బహుమతులు ప్రదానం చేయబడతాయి.

పెద్దాపురం పర్తక సంఘ కార్యవర్గం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం అక్టోబరు 29 — పెద్దాపురం జనరల్ మర్చెంట్స్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం నిన్న ఇక్కడ వైభవంగా జరిగినది.

పెద్దాపురం మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ మువ్వన రామారావు సభకు అధ్యక్షత వహిస్తూ, ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టాన్ని అమలుజరిపే పద్ధతులు చిన్న చిన్న వ్యాపారస్థులు కొందరు తాము నేరం చేయకపోయినా అన్యాయానికి గురిఅవుతున్నారని అన్నారు దీనిని ఎదుర్కొనేందుకుగాను వర్తకులందరు ఒకే సంఘం కింద సమైక్యంగా నడిచినంకావలసిందని ఆయన ఉద్బోధించారు.

పెద్దాపురం ఫస్టాస్ బెంచ్ కోర్టు ప్రెసిడెంట్ శ్రీ తమ్మన వెంకట్రావు సభా ప్రారంభం చేస్తూ, ఎస్టిమేట్ పద్ధతులు వర్తకులు రుసుము పెరుగుదలను నిరోధించాలని కోరారు.

ప్రముఖ న్యాయవాది శ్రీ బావలి కృష్ణారావు, పట్టణ యువజన కాంగ్రెస్ కన్వీనరు శ్రీ బచ్చు రామమోహనరావు, శ్రీ గోకిన వెంకట్రావు, శ్రీ సమయం వీర్రాజు, శ్రీ బళ్ళ అప్పారావు మాట్లాడిన పిదప జనరల్ మర్చెంట్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు శ్రీ అడ్డేపల్లి రామం ప్రసంగిస్తూ, "అంబలి కేంద్రం" ప్రారంభానికి తమ విరాళంగా అనుమతి పదివేలు సమర్పించారు. త్వరలోనే అంబలి కేంద్రాన్ని నిర్వహించడానికి ప్రకటించారు.

నేటి ఉదయం అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ తుర్లపాటి గంగిరాజు అధ్యక్షతన జరిగిన అసోసియేషన్ సర్వసాధ్య సమావేశంలో, ఈ కింద వారిని నూతన కార్యనిర్వాహక వర్గం ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ అడ్డేపల్లి రామం. ఉపాధ్యక్షులు: శ్రీ తుర్లపాటి గంగిరాజు, శ్రీ అడ్డేపల్లి రామ పానకాలరావు. కార్యదర్శి: శ్రీ అడ్డేపల్లి వేంకటేశ్వర్లు. సహాయ కార్యదర్శి: శ్రీ ముదిపాక వెంకట్రావు. కోశాధికారి: శ్రీ కొండపల్లి సూర్యనారాయణ.

కార్యదర్శి శ్రీ అడ్డేపల్లి వెంకటేశ్వర్లు సంఘ లక్ష్యాల వివరాలను వివరించారు. వందన సమర్పణ చేశారు.

అంబలి కేంద్రం

పెద్దాపురం, అక్టోబరు 29 — పట్టణంలో ఎస్.టి.-పాలెం దొరకని పాలకజనం కోసం పెద్దాపురం వర్తక సంఘంవారు మొన్నటి నుంచి ఇక్కడి "అంబలి కేంద్రాన్ని" నిర్వహిస్తున్నారు.

సంఘం కార్యదర్శి శ్రీ దొండపాటి రావు మాట్లాడుతూ, సంఘం నిధులతో ఈ అంబలి కేంద్రాన్ని దాదాపు నెలరోజుల వరకు నడపవలసినట్టు చెప్పారు.

వేంకటేశ్వరాలయం

పెద్దాపురం, అక్టోబర్ 29 — రంగంపేట పంచాయతీ సమితికి చెందిన సోమవరంలో ఎలేటి సత్తిరాజు, దాదాపు 10 వేల రూపాయల ప్రవాసిరాళంతో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర దేవాలయం ఈ నెల 30 వ తేదిన మహాకుంభాభిషేకం, అష్టోత్తర కలశోత్సవం, క్షీరాభిషేకం, లక్షతులసీ పూజలు పాంచరాత్రాగమ ప్రకారం జరిపించనున్నారని దేవాలయ పాలక వర్గం అధ్యక్షులు శ్రీ జ్యోతుల వీర్రాజు తెలియజేస్తున్నారు.

యాత్రికుల సౌకర్యం కోసం దేవాలయానికి చేర్చి ఏలేరునది గిట్టుకు 40 వేల రూపాయల ఖర్చుతో రంగంపేట సమితి చేబట్టబడిన రాతిగవంచాయి (పైపులు) పనికి, తూర్పుగోదావరి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఎన్. వి. ఎన్. కె సత్యనారాయణరావు శంకుస్థాపన చేస్తారని కూడా శ్రీ వీర్రరాజు తెలిపారు.

అన్నవరంలో వీడ్కోలు సభ

పెద్దాపురం, అక్టోబర్ 29 — అన్నవరంలోని శ్రీ వీరవేంకట సత్యనారాయణస్వామి దేవస్థానం మానేజరు చిలకలపూడి శ్రీ కె గుడు ప్రస్థానం. రామచంద్రపురం వి దేవాదాయ శాఖ అసిస్టెంటు కమిషనరు అధికారి చేయబడిన సందర్భంగా ఇటీవల అన్నవరంలో దేవాలయ సిబ్బంది ఆయన గౌరవార్థం వీడ్కోలు సభ జరిపారు.

శ్రీయుతులు పి. వి. ఎల్. జగన్నాథరావు ఇ. వి. విజయరామమూర్తి, గొదె రాజారావు, వి. వి. రామకృష్ణారావు పదవీవిరమణ సందర్భంగా శ్రీ గుడు ప్రస్థానం అత్యుత్తమ సేవలు, నేతాజీలాగుణం, స్నేహభావాన్ని, అన్నింటికీ మించిన ఆత్మీయతను గురించి వివరించి ప్రసంగించారు.

శ్రీ గుడు ప్రస్థానం అభిమానుల ఆదరణను కృతజ్ఞత తెలుపుతూ సహచరుల పరస్పర సహకారం సర్వదా వాంఛిస్తూ వుంటానని అన్నారు.

భద్రాచలంలో రామదాసు ధ్యానమందిరం

భద్రాచలం అక్టోబరు 29 — నుమారు నలుగురు లక్షల వ్యయంతో ఇక్కడ నిర్మించిన శ్రీ రామదాసు ధ్యాన మందిరానికి వచ్చేదిగా అయినవ లేదిన అంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు సభకు ముఖ్యమంత్రి శ్రీ పి. వి నరసింహారావు అధ్యక్షత వహిస్తారు. శ్రీ రామదాసు విగ్రహాన్ని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ మర్రిబాబు రామలింగారావు ఆవిష్కరిస్తారు.

మరణించిన తరగరులు

నందిగామ, అక్టోబరు 29 — జిల్లా వెనుక జరిగిన తరగతుల సమావేశ మందు కొత్త పేటలో సెంట్రల్ బ్యాంకు దగ్గరలో నవంబరు ఒకటవ తేదీ ఉదయం రెండుగంటల సమయంలో జిల్లా పరిషత్తు హైస్కూలులో జరుగుతుందని అధ్యక్షులు శ్రీ ఎం. కోటేశ్వరరావు తెలియచేశారు.

ఈ సందర్భంగా జూనియర్ విభాగంలో చిత్రలేఖన పోటీలు ప్రదర్శనలు జరుగుతాయి. ఉత్తమ చిత్రకారులకు బహుమతులు ప్రదానం చేయబడతాయి.

తెనాలి, అక్టోబరు 29 — స్థానిక వెనుక జరిగిన తరగతుల వారి వేడిక ఎనమందు వారు కోత్సవం నవంబరు పదవ తేదీన జరుగుతుంది. మంత్రి శ్రీ అనగాని సత్యనారాయణ ఇతర ప్రముఖులు ఉపన్యసిస్తారు.

పోషకాహారంపై ప్రచారం అవశ్యకతపై

ముఖ్య సేవికల సదస్సులో కర్నూలు జిల్లా కలెక్టరు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, అక్టోబరు 29 — మహిళా మండలాలద్వారా పోషకాహారం అవసరం గురించి ఎన్నిక చేసిన బాలిక

పాపులర్ ఫూమార్టు
బ్రాంచీలలో ఆగస్టు 16 నుండి నవంబరు 30 వరకు జోడుకొని ఉచితలాటరీ బహుమతి కూపన్ కూడా పొందండి. డ్రా: 1972 జనవరి 2 న జరుగబడును.

"ఆంధ్రజ్యోతి"
సచిత్ర వార పత్రిక చదవండి

పూనాలో యాహ్యా దిష్టిబొమ్మ దహనం

పూనా, అక్టోబర్ 29 — నిన్న పాయంత్రం ఇక్కడ షాన్‌వార్తాడా మైదానంలో కొందరు యువకులు "పాకిస్తాన్ జాలాదో" అన్న నినాదాల మధ్య ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

అంతకుముందు యువజన సంఘం ఆధ్వర్యాన నగరం ముఖ్యవీధులలో దిష్టిబొమ్మ ఊరేగింపు జరిపారు.

నగరంలో "పాకిస్తాన్ జాలాదో" పోస్టర్లతో పెక్కు మోటారు బండ్లు, ఆటో రిక్షాలు తిరిగాయి.

బ్యూటీ ఆర్టు
Beauty art
1972 బైబిల్ క్యాలండర్లు 1972
బైబిల్ క్యాలండర్ల చరిత్రలో నేటివరకు కనివిని ఎరుగనట్టి చిత్రకళా నైపుణ్యము, తగిన బంగారు వాక్యములతోను మల్టీకలర్సులో కన్నుల కింపైన రమణీయ ప్రకృతి, మానవుల చంద్రమండల సందర్శనం, కళాఖండ, కట్టడాది చిత్రాలుగల 6 పేజీల తెలుగు, ఇంగ్లీషు క్యాలండర్లు విక్రయించుటకు ప్రతి చోట కమీషన్‌పై ఏజెంటు కావలెను.
వివరములకు: "NELSON ARTS". Nelco Belampalli (A.P.)



విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, అక్టోబరు 29 —

(ధాన్యం పాతవి)

అక్కుపట్ల	100 కి. గ్రా.	84.00
నెంబట్లు		88.00

బియ్యం

అక్కుపట్ల	100 కి. గ్రా.	125.00
నెంబట్లు		136.00

అపరాలు

కందులు		128.00
మినుములు		178.00
పెసలు		129.00
శనగలు		108.00
వేరుశనగకాయ		—
వేరుశనగపప్పు		—
వేరుశనగనూనె		410.00

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో	(కొత్తవి)	450.00
	(పాతవి)	500.00
పాలకొల్లులో	(కొత్తవి)	400.00
	(పాతవి)	450.00
అమలాపురంలో	(కొత్తవి)	400.00
	(పాతవి)	450.00

మద్రాసు మార్కెట్టు

మద్రాసు, అక్టోబర్ 29 —

(ఓపెనింగ్)

వేరుశనగపప్పు	141.00
వేరుశనగనూనె	373.00
వేరుశనగపిండి	36.00
ఆముదం నూనె	340.00

హైదరాబాద్ ధరవరలు

(ధరలు 100 కె. జి. లకు)

హైదరాబాద్, అక్టోబర్ 29 — శ్రీ కె. జయప్రకాష్ రావ్ అండ్ కంపెనీ వారి వద్ద నేటి ధరవరలు ఈ కింది విధంగా వున్నాయి. ఫోన్ నెం. 43989.

తెల్లజొన్నలు	115.00	117.00
దప్పిజొన్నలు	95.00	100.00
పచ్చజొన్నలు	67.00	72.00
వనుపు	108.00	152.00
కందులు	125.00	135.00
చిన్న కందులు	—	—
ఎర్ర కందులు (చిన్నవి)	115.00	120.00
పెసలు	120.00	135.00
మినుములు	160.00	165.00
శనగలు	95.00	110.00
ఉలవలు	100.00	110.00
బెల్లం	135.00	160.00
పసుపు	65.00	71.00
పైదులు	73.00	76.00
పొక్కజొన్నలు	60.00	65.00
మిరపకాయలు	300.00	360.00
చింతపండు	80.00	170.00
ఎర్రగడ్డలు	90.00	136.00
ఉల్లిగడ్డలు	30.00	38.00
గోధుమలు	110.00	120.00
ఎర్రగోధుమలు	—	—
శనుములు	120.00	123.00
మువ్వలు	195.00	250.00
ఇలాతిపలుకులు (పెద్దవి)	218.00	—
ఆముదాలు	142.00	146.00
పెద్ద కందిపప్పు	180.00	200.00
చిన్న కందిపప్పు	160.00	176.00
పెసరపప్పు	180.00	188.00
మినపప్పు	250.00	253.00
శనగపప్పు	127.00	128.00
పిరిశనగపప్పు	190.00	195.00
రవియాలు	220.00	230.00
ఇలాతికాయ	80.00	130.00
పాందాలు	145.00	158.00

వర్ధమాన దేశాలలో నిరుద్యోగ సమస్య

ప్రపంచం బ్యాంకి అధ్యక్షుడు మెక్‌నమారా హెచ్చరిక

న్యూయార్క్, అక్టోబర్ 29 — ప్రపంచంలో నిరుద్యోగం పెరగకుండా వుండడానికి, జనాభా పెరుగుదల నిరోధానికి సత్వర దర్శనం గైకొనాలని ప్రపంచం బ్యాంకి అధ్యక్షుడు రాబర్టుమెక్‌నమారా విజ్ఞప్తిచేశారు జనాభా పెరుగుదలను అరికట్టని పక్షంలో ప్రపంచజనాభా త్వరలో వెయ్యికోట్లకు చేరగలదని ఆయన హెచ్చరించారు.

వర్ధమాన దేశాలు పెక్కింటిలో కార్మికులలో నిరుద్యోగం నూటికి 20 నుంచి 25 వంతుల వరకు కలదని. ప్రస్తుత ధోరణి కొనసాగిన పక్షంలో పరిస్థితి మరింత అధ్వాన్నం కాగలదని మెక్‌నమారా చెప్పారు.

ఐక్యరాజ్య సమితి ఆర్థిక, సాంఘిక సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ వర్ధమాన దేశాలలో పోషకాహారం కొరత బాగా కలదని, ప్రజలకు వ్యాధులు వ్యాపించడానికి ఇది ప్రధాన కారణమని మెక్‌నమారా చెప్పారు.

కడప, అక్టోబరు 29 — భక్తబృందం అధ్వర్యాన శ్రీ ఎ. చెన్నారెడ్డి కార్యనిర్వాహణంలో నవంబరు ఎనిమిది, తొమ్మిదవ తేదీలలో చెన్నుమియ్యాపేట శ్రీ కోదండరామాలయంలో దాతుర్మాస్య గీతా జ్ఞానయజ్ఞ వ్రత దీక్ష విరమణ, పూర్ణాహుతి ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతాయి.

"ప్రధాని విదేశయాత్ర జయప్రదం కాబోదు"

జనసంఘం నాయకుని అభిప్రాయం

కోయంబత్తూర్, అక్టోబర్ 29 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రస్తుతం జరుపుతున్న పాశ్చాత్యదేశ యాత్రవల్ల బంగ్లాదేశ్ రాజకీయ పరిష్కారం సిద్ధించబోదన్న అభిప్రాయాన్ని జనసంఘం నాయకుడు శ్రీనానాజీ దేశ్‌ముఖ్ వెలిబుచ్చారు.

పాశ్చాత్య దేశాలు ఇటీవలి సువిదితమేనని, అవి పాకిస్తాన్ సమగ్రతను కాపాడాలని కోరుతున్నవని శ్రీ దేశ్‌ముఖ్ అన్నారు.

పార్లమెంట్ ఆమోదించిన తీర్మానాన్ని గౌరవించడానికి బదులు ప్రధాని శ్రీమతి గాంధి అనవసరంగా విదేశాలకు వెళ్లడం దురదృష్టమని శ్రీ దేశ్‌ముఖ్ అన్నారు.

పాకిస్తాన్‌కు ఢిల్లీ విద్యార్థుల హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 — ఇండియాపై దుష్ప్రచారంతో యుద్ధానికి దిగే కుతంత్రాలను విరమించవలసిందిగా నిన్న పాకిస్తాన్ పాలకులను ఢిల్లీ యూనివర్శిటీ విద్యార్థులు గట్టిగా హెచ్చరించారు.

విద్యార్థి ప్రతినిధులు పాకిస్తాన్ హైకమిషన్ ముందు నిరసన ప్రదర్శన జరిపారు. తర్వాత తమ హెచ్చరికను తెలియజేసే తీర్మాన భాగాన్ని విద్యార్థి నాయకులు పాకిస్తాన్ హైకమిషన్ ముఖ్య ద్వారానికి అంటించారు.

విద్యార్థుల సంక్షేమ సంఘం సమావేశం జరిగిన తర్వాత విద్యార్థి ప్రతినిధులు స్కూటర్లలో, కార్లలో బయలుదేరి హైకమిషన్ వద్దకు ఊరేగింపుగా వచ్చారు. వారు "యాహ్యాఖాన్ ముర్దాబాద్", "ముజిబుర్ రహమాన్ జిందాబాద్" అని నినాదాలు చేశారు వారు తమ నాయకులముందు బంగ్లాదేశ్‌లో హింసాకాండను వివరించి, స్వాతంత్ర్య సమరాన్ని బలపరుస్తున్న నినాదాలు వ్రాసిన అట్టలను ప్రదర్శించారు.

సోవియెట్ నాయకుడు బ్రెజ్నెవ్ నేడే తూర్పు బెర్లిన్ రాక

తూర్పు బెర్లిన్, అక్టోబరు 29 — సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బ్రెజ్నెవ్ పారిస్‌నుంచి నేడు ఇక్కడికి వస్తున్నారు. ఆయన ఇక్కడవుండగా తూర్పు జర్మనీ నాయకులతో చర్చలు జరుపుతారు.

ఈ నెలాఖరులో బ్రెజ్నెవ్ తూర్పు జర్మనీ సందర్శించడానికి రావలసి వున్న ఆహ్వానం గా ఇక్కడికి వచ్చారు.

శ్రీకాశవాణి

ఆదివారం, అక్టోబర్ 31

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 6.08 సూర్యోదయం, 6.10 అధ్యాత్మ రామాయణ కీర్తనలు. వైదిక భక్తి గీతాలు 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి. 7.45 హిందీపాఠం, 8.20 బొమ్మరిల్లు. మ॥ 11.45 చిత్రతరంగిణి, 12.40 కార్మికుల కార్యక్రమం, 1.30 హైదరాబాద్ వలె, 2.10 వి. బి. కనకదుర్గ: గాత్రం. 3.10 హైదరాబాద్ వలె, సా॥ 5.30 హైదరాబాద్ వలె, 6.10 మాదేటి వల్లభరావు గాత్రం, 7.45 వర్తమానాలు, 8.00 సంగీత దివ్యస్మృతి. 8.30 యువవాణి, 9.15 రాగం, తానం, పల్లవి. 10.00 భక్తిరంజని: త్యాగరాజ కీర్తనలు. 10 రాత్రం వాణి సా॥ 6.30 వి. 7.00 చిత్రసీమ 8.00 పైలీలం: పిల్లల దృశ్యరూపం, పద్యం 8.10 తుమాపవు వాణి 8.15 చిత్రసీమ 8.30 సమస్యాపూరణం 8.45 లలిత సంగీతం 9.15 రాగం, తానం పల్లవి 10.00 విజయవాడ వలె

హైదరాబాద్-ఎ (405.4 మీ)

ఉ॥ 6.00 వందేమాతరం 6.45 సుప్రభాతం: గాత్రం 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి - సంస్కృతి కార్యక్రమం 7.45 లలిత సంగీతం 8.20 సుతిమాల 8.30 పాలగుమ్మి పద్మరాజు: వీణ 9.30 చిత్రమాల మ॥ 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 వాద్యగోష్ఠి 1.30 రంగవలి—స్త్రీల కార్యక్రమం 2.10 బాలవినోదం కార్యక్రమం.

హైదరాబాద్—బి (217.4మీ)

ఉ॥ 6.30 వందేమాతరం 7.05 రేడియో కళాకారుల 8.30 కీర్తనలు. సీరియల్ నాటిక 9.00 పుణ్య 9.30 బిల్వో లేదిపో 10.00 ఎం. జె రావుసీత మ॥ 2.20 స్కిట్ 2.30 అవ్వారియం సా॥ 5.30 హిందూస్థానీ సంగీతం 6.10 ఇంద్రధనుస్సు 7.05 జానపద గేయాలు 8.35 సుగుణసంగీత్ 9.30 ఉర్దూ లో కార్యక్రమం.

సోదరిలాంటి స్త్రీని ఒకడు చెరబట్టాడు! నేరస్తుని శిక్షించే అధికారం ఏ పక్షమనికి లేదు. న్యాయస్థానాలకు మాత్రమే వుంది. కాని న్యాయమూర్తి ఏమి చేశాడు?

3 వసారం

మోడర్న్ థియేటర్స్ 110 చిత్రం
నేనూ మనిషినే!
దర్శకత్వం: జి. విఆర్. శేషగిరిరావు
నవయుగ

Printed and Published by K. L. N Prasad at Andhra Printers Ltd. Vijayawada-2 Editor Narla Venkateswara Rao.